RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 282 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 10-5-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 282 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 10-5-2026 | పేజీలు : 8 | రూ: 2/-

# 'నేను కాదు మనం' అనే స్ఫూర్తితో పనిచేయాలి

ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు.. తొలి స్థానం ఎవరిదంటే..!

25 ప్రాధాన్యతా ప్రాజెక్టుల పూర్తికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల

అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు సంతృప్త స్థాయిలో ఇవ్వాలని ఆదేశం

23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామన్న సీఎం

ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడుకు మొదటి ర్యాంకు

సీఎస్ సాయిప్రసాద్ పనితీరును ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాష్ట్ర పరిపాలనలో ప్రజలే కేంద్రంగా పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలని, 'నేను కాదు, మనం' అనే సామూహిక స్ఫూర్తితో ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో రెండు రోజుల పాటు జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ శుక్రవారం ముగిసింది. సుమారు 22 గంటల పాటు సాగిన ఈ మారథాన్ సమావేశాల్లో కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై సమీక్షించారు. ముగింపు

తరువాయి 2లో..




## హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సీఎం రేవంత్



**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్**

ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ

తరువాయి 2లో..

## ఉత్కంఠకు తెర.. టీవీకేకు వీసీకే మద్దతు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

తమిళనాడులో విజయ్ (ఎఱయిఖఎ) ప్రభుత్వాన్ని ఎప్పుడు ఏర్పాటుచేస్తారనే ఉత్కంఠకు తెరపడినట్లే కనిపిస్తోంది. తాజాగా ఆయన పార్టీకి వీసీకే మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీవీకే పార్టీ నేత ఆదవ అర్జునకు.. వీసీకే నేత తిరుమావళవన్ లేఖ ఇచ్చారు. అలాగే ఐయూఎంల్ కూడా మద్దతు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. దీంతో సంఖ్యాబలం 120కి చేరింది. మే 4న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికాగా.. టీవీకే అతి పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ మార్క్‌కు పది అడుగుల దూరంలో

తరువాయి 2లో..

## ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి లోకేశ్



**ఇంద్రకీలాద్రి(విజయవాడ) సిటిజన్ టైమ్స్**

ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంత్రి నారా లోకేశ్ దర్శించుకున్నారు. తొలుత ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేశ్‌కు దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం

తరువాయి 2లో..

## శ్రీశైలంలో యాత్రికులకు సైబర్ నేరగాళ్ల టోకరా




**శ్రీశైలం, సిటిజన్ టైమ్స్**

శ్రీశైలంలో సైబర్ మోసం వెలుగు చూసింది. దిల్లీకి చెందిన ఆనంద్‌కుమార్ శ్రీశైలం మల్లికార్జున సదన్‌లో 9 ఏసీ గదులను ఓ వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకున్నారు. ఇందుకోసం పేటీఎం ద్వారా రూ.15 వేలు చెల్లించారు. శనివారం 27 మంది దిల్లీవాసులు హైదరాబాద్ నుంచి ఓ టూరిస్ట్ బస్సులో శ్రీశైలం వచ్చారు. మల్లికార్జున సదన్‌లో గదుల కోసం సంప్రదించగా అక్కడ గదుల బుకింగ్ జరగలేదని తెలిసింది. దీంతో

తరువాయి 2లో..

## సీఎం సువేందు అధికారికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు..

ప్రజల విజయమని వ్యాఖ్య

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సువేందు అధికారి

శ్యామా ప్రసాద్ ముఖర్జీ గడ్డపై బీజేపీ అధికారం చేపట్టడం గొప్ప నివాళి అన్న పవన్

ఈ విజయం కార్యకర్తల దశాబ్దాల పోరాటానికి దక్కిన గౌరవమని వ్యాఖ్య



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయాన్ని భారత ప్రజల

తరువాయి 2లో..

# ఏపీకి ఆరోగ్య రక్షణ కవచం

మంగళగిరిలో జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు

శాస్త్రీయ అధ్యయనాలు.. కీటక జనిత వ్యాధులపై పరిశోధనలు ఇకపై ఇక్కడి నుంచే



**అమరావతి, సిటిజన్ టైమ్స్**


అంతు చిక్కని వ్యాధులు.. ప్రాణాంతక వైరస్‌ల గుట్టు తేల్చడంలో దేశంలోనే అత్యున్నత స్థాయి పరిశోధనా సంస్థ 'నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ). గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ సమీపంలో 4.46 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఎన్‌సీడీసీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేశారు. అంటువ్యాధుల వ్యాప్తిని గుర్తించి, అరికట్టే దిశగా ముందస్తు హెచ్చరికల వ్యవస్థగా ఈ కేంద్రం పనిచేస్తుంది. శాస్త్రీయ అధ్యయనాలు.. కీటక జనిత వ్యాధులపై పరిశోధనలతో రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలుస్తుంది. ప్రస్తుతం నూతన భవనంలో ప్రాంతీయ కార్యాలయం కార్యకలాపాలు మొదలైనా.. అత్యాధునిక ల్యాబ్ వసతులు అందుబాటులోకి రావాల్సి ఉంది. ఏర్పాట్లన్నీ పూర్తయ్యాక అధికారికంగా కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

**వ్యాధుల తీవ్రతపై అంచనా.. :** రాష్ట్రంలో ఎక్కడైనా అసాధారణ రీతిలో వ్యాధులు ప్రబలితే.. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడి నిపుణులు క్షేత్రస్థాయికి చేరుకుని పరిస్థితిపై అంచనాకు వస్తారు. జిల్లాల వారీగా ఏఏ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయో గుర్తించి.. ఎయిమ్స్, ఇతర ప్రధాన ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటూ కీలక అంశాలపై ప్రభుత్వాన్ని

తరువాయి 2లో..

# మోదీ పీఎం అయ్యాక..

## 9రాష్ట్రాల్లో తొలిసారి భాజపా ముఖ్యమంత్రులు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 15 ఏళ్ల పాలనకు భాజపా (దీజీూ) చెక్ పెట్టింది. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాషాయ జెండాలు రెపరెపలాడాయి. 2014లో హరియాణా, మహారాష్ట్రలతో ప్రారంభమైన భాజపా విజయ ప్రయాణం..ఆ తర్వాత అస్సాం (2016), అరుణాచల్ ప్రదేశ్ (2016), మణిపుర్ (2017), త్రిపుర (2018), ఒడిశా (2024), బిహార్ (2026) నుంచి బెంగాల్‌కు చేరింది. 2014లో ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపా మొదటిసారి హరియాణాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రిగా నియమించింది. 2016

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# విజయ్ కు ఈ ఎదురుదెబ్బలు మంచివే

రీల్ లైఫ్ కు రియల్ లైఫ్ కు మధ్య వ్యత్యాసం తెలిసిందే అయినా.. కొన్ని సందర్భాల్లో మరింత బాగా అర్థమయ్యే పరిస్థితులు చాలా అవసరం. సినీ హీరోగా తిరుగులేని విజయాల్ని సొంతం చేసుకున్న రాజకీయాల్లోకి రావటం.. తాజాగా వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మేజిక్ ఫిగర్ కు కూసింత దూరంలో ఆగటం తెలిసిందే. ఎన్నికల ఫలితాలు వెలువడిన సోమవారం నుంచి శుక్రవారం జరిగిన పరిణామాల్ని చూస్తే.. ఎన్నికల్లో సాధించిన 108 సీట్ల కంటే కూడా మేజిక్ ఫిగర్ కు అవసరమైన 10 మంది ఎమ్మెల్యేల కోసం పడాల్సిన పాట్లు చూస్తే.. రాజకీయాలు ఎంత కఠినంగా.. నిర్దయగా ఉంటాయన్న విషయం విజయ్ కు మరింత బాగా అర్థమయ్యేలా తోటి రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. 108 అసెంబ్లీ స్థానాల్ని సాధించిన తమను రెండు స్థానాలు సాధించిన పార్టీలు పెడుతున్న ముప్పతిప్పలు విజయ్ కు మాత్రమే కాదు.. తమిళ ప్రజలకు సైతం బాగానే అర్థమవుతోంది. నిజానికి తమిళ ప్రజల తీర్పు ఎప్పుడూ స్పష్టంగానే ఉంటుంది. అస్పష్టత అన్నది చాలా తక్కువ. గద్దెను ఎక్కించాలన్నా.. దించాలన్నా ఒకేలాంటి ఉద్యమస్ఫూర్తిని ప్రదర్శించటం కనిపిస్తుంది. అయితే.. పోటీ తీవ్రంగా ఉండటం.. విజయ్ ఒక్కడే చేసిన పోరు.. అధికార, విపక్షాలు సైతం తమ వంతుగా చేసిన ప్రయత్నాల వేళ.. తమిళ ఓటర్లు కాస్తంత కన్ఫ్యూజ్ అయినట్లుగా కనిపిస్తోంది. అందుకే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన దానికి కేవలం పది సీట్ల దూరంలో విజయ్ ఉన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ.. చాలామంది ఈ పది మంది ఎమ్మెల్యేల్ని తీసుకురావటం చాలా తేలికైన పనిగా భావించారు. కానీ.. రోజులు గడుస్తున్న కొద్దీ.. ట్విస్టుల మీద ట్విస్టులు ఎదురుకావటం.. చివరకు గవర్నర్ వ్యవహరించిన తీరు సైతం చర్చగా మారింది. ఇదంతా చూసినప్పుడు ఈ అనుభవాలు.. ఎదురుదెబ్బలు విజయ్ కు అవసరమైనవనే చెప్పాలి. ఎందుకంటే.. ప్రజలు తనతో ఉన్నా.. అధికారం చేతికి వచ్చినట్లే వచ్చి ఆగిన తీరు చూసినప్పుడు సిస్టం ఎలా పని చేస్తుంది? తోటి రాజకీయ పార్టీల వ్యవహారశైలి ఎలా ఉంటుంది? కొత్తగా అధికారంలోకి వచ్చే వారికి ఎన్ని కఠిన పరీక్షలు ఎదురవుతాయన్న విషయాన్ని చాలా స్వల్ప వ్యవధిలోనే విజయ్ కు అర్థమయ్యే పరిస్థితి. ఇవన్నీ కూడా ఆయన్ను మరింత రాటుదేలేందుకు.. వ్యవస్థ మీద ఇప్పటివరకు తనకున్న అవగాహనకు మించి అర్థమయ్యేలా చేస్తుందని చెప్పాలి. ఏదో రకంగా విజయ్ ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోకుండా చేయాలన్నట్లుగా వ్యవహరిస్తున్న పార్టీల తీరును తమిళ ప్రజలు చూస్తున్నారు. అదే సమయంలో విజయ్ తీరు సైతం ఆకట్టుకునేలా సాగుతోంది. సీఎం అయిపోవాలన్న ఆత్రుతను పెద్దగా కనిపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మిత్రపక్షాల విషయంలో ఆయన ఆచితూచి వ్యవహరిస్తున్నట్లుగా కనిపిస్తోంది. అధికారాన్ని సొంతంగా చేసుకోవాలన్న తొందరపాటుతో వారు కోరిన గొంతెమ్మ కోరికల్ని తీర్చేందుకు తాను సిద్ధంగా లేనన్న విషయాన్ని ఆయన స్పష్టం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో అనవసర వ్యాఖ్యలు చేయకుండా.. జరుగుతున్న పరిణామాల్ని గుంభనంగా చూస్తున్న తీరు చూస్తే.. గడిచిన ఐదారు రోజులుగా విజయ్ కు ఎదురవుతున్న ఎదురుదెబ్బలు ఆయన మరింత రాటుదేలేందుకు సాయం చేస్తాయని చెప్పాలి. ఆయన రాజకీయ జీవితం ఇప్పుడే మొదలైంది. మరెన్నో మజిలీలను చూడాల్సి ఉంది. తెలిసి తెలియనితనానికి భిన్నంగా.. అన్ని అంశాలు అర్థమయ్యేలా ఇతర పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ఆయనకు చక్కటి పాఠాలుగా మారయని చెప్పాలి. ఏమైనా మరక మంచిదే అన్నట్లు.. రాజకీయాల్లో ఎదురుదెబ్బలు సైతం మరింత రాటుదేలేలా చేస్తాయని చెప్పక తప్పదు.

# 'నేను కాదు మనం' అనే స్ఫూర్తితో పనిచేయాలి

ఉపన్యాసంలో రాష్ట్ర స[redacted]గునీటి రంగంపై కీలక ప్రకటన చేస్తూ, 25 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దిష్ట గడువులోగా పూర్తిచేసేందుకు ఉద్దేశించిన 'ఇరిగేషన్ క్యాలెండర్'ను విడుదల చేశారు. పాలనలో టీమ్ వర్క్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. "నేను అనే అహం వీడి, మనం అనే భావనతో కలిసికట్టుగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. మన పాలన పూర్తిగా పౌర కేంద్రంగా (సిటిజెన్ సెంట్రిక్) ఉండాలి. నేను ప్రతి సోమవారం ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలు వింటున్నాను. ఇకపై మీరు కూడా ప్రతి శుక్రవారం ఒక నియోజకవర్గానికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలి" అని అధికారులను ఆదేశించారు. అత్యుత్తమ పాలనా విధానాలను అధ్యయనం చేసేందుకు మంత్రుల బృందాన్ని సింగపూర్ పంపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

**అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని, కనీస అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాష్ట్రంలో రహదారులు, వీధిదీపాలు, మురుగునీటి పారుదల వంటి మౌలిక వసతులను మెరుగుపరచడంపై దృష్టి సారించాం. పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు 'పీ4' (ప్రజలు, ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం" అని వివరించారు.

ప్రజలపై విద్య, వైద్యం, విద్యుత్ భారాన్ని తగ్గించేలా అధికారులు చొరవ చూపాలని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. తాము నిర్వహించే సమీక్షలు, సమావేశాలన్నీ పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసమేనని గుర్తుంచుకోవాలన్నారు.

**పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి బ్రాండ్ ఇమేజ్**

రాష్ట్ర ప్రభుత్వ పారదర్శక విధానాల వల్ల గత 23 నెలల్లో నెలకు లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీనివల్ల 24 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. "ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ కారణంగానే పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే ఇవి సాధ్యమవుతాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి" అని ఎస్పీలకు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని, వాటిని క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా (గ్రౌండింగ్) చూసే బాధ్యత కలెక్టర్లు, ఎస్పీలు తీసుకోవాలని ఆదేశించారు. గూగుల్, రిలయన్స్ వంటి డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వస్తున్న పెట్టుబడులు రాష్ట్ర భవిష్యత్తుకు సంకేతమని అన్నారు.

**లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ... మౌలిక సదుపాయాల కల్పన**

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు తెలిపారు. "రాష్ట్రంలో రూ.1.03 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఇచ్చాపురం నుంచి చెన్నై వరకు నాలుగు లైన్ల రైల్వే ట్రాక్ రాబోతోంది. రూ.10 వేల కోట్లతో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నాం. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఏపీ దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుంది," అని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తికి భూసేకరణ వంటి అంశాలను కలెక్టర్లు చొరవ తీసుకుని పరిష్కరించాలని సూచించారు.

**సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం.. ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల**

రాష్ట్ర జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. "పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణా డెల్టాకు, విశాఖ పరిశ్రమలకు నీరందిస్తాం. ఈ ఏడాది వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయబోతున్నాం. నేరడి బ్యారేజ్ పనులు కూడా ఈ ఏడాదే ప్రారంభిస్తాం. ఉత్తరాంధ్రలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే రెండేళ్లలో, రాయలసీమలో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ఇందులో భాగంగా 25 ప్రాధాన్యతా ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్నాం" అని తెలిపారు. గుంటూరు ఛానల్, తుంగభద్ర, కాటన్ బ్యారేజ్ గేట్ల మరమ్మతులు కూడా ఇందులో భాగంగానే పూర్తి చేస్తామని చెప్పారు.

**అందరికీ ఇళ్లు.. సంక్షేమ పథకాల పటిష్ఠ అమలు**

సంతృప్త స్థాయిలో అందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు, డిసెంబర్ నాటికి మరో 2.38 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి వాటిని క్రమబద్ధీకరించాలి. 22ఏ భూముల సమస్యలను వచ్చే కలెక్టర్ల సమావేశంలోగా పరిష్కరించాలి" అని ఆదేశించారు. బుడగజంగాలకు ఎస్సీలకు వర్తించే ప్రయోజనాలను (ఉద్యోగాలు మినహా) అందించాలని, బీసీ రిజర్వేషన్ల కోసం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ తీసుకురావాలని, జాతీయ, అంతర్జాతీయ విద్య కోసం పావలా వడ్డీకే రుణాలు అందించాలని సూచించారు. అధికారులు టాస్క్ ఫోర్స్‌గా ఏర్పడి, ఉత్తమ పద్ధతులను అవలంబిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో మంత్రుల ర్యాంకులను ఇకపై బహిర్గతం చేయవద్దని నిర్ణయం**

పాలనలో వేగం పెంచడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. కీలకమైన ఫైళ్లను 24 గంటల్లోపు పరిష్కరించాలని, అప్పుడే ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతుందని స్పష్టం చేశారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగమే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్'లో అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో మంత్రులు, కార్యదర్శులు, అధికారులకు ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఈ-ఫైల్స్ పరిష్కార వేగం ఆధారంగా మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2026 మార్చి 11 నుంచి మే 5 మధ్య కాలంలో ఫైళ్ల పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని ఈ వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన సగటున కేవలం 2.49 గంటల్లోనే ఫైళ్లను పరిష్కరించడం విశేషం. ఆయన తర్వాత మంత్రి రామానాయుడు 7.37 గంటలతో రెండో స్థానంలో, టీజీ భరత్ 10.54 గంటలతో మూడో స్థానంలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయిప్రసాద్ పెద్ద సంఖ్యలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించడం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కొందరు మంత్రులు ఫైళ్ల పరిష్కారంలో వెనుకబడినట్లు ఈ నివేదిక వెల్లడించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఫైళ్లను క్లియర్ చేయడానికి సగటున 13 రోజుల సమయం తీసుకుంటూ జాబితాలో చివరి స్థానంలో నిలిచారు. ఆమె కంటే ముందు మంత్రి పయ్యావుల కేశవ్ 9 రోజుల 14 గంటలతో, మంత్రి కొల్లు రవీంద్ర 6 రోజుల 7 గంటలతో చివరి మూడు స్థానాల్లో ఉన్నారు. అయితే, ఈ ర్యాంకుల ప్రకటనపై ప్రతిపక్షాలు అనవసర రాజకీయం చేస్తున్నాయని భావించిన ముఖ్యమంత్రి, భవిష్యత్తులో మంత్రుల పనితీరుకు సంబంధించిన ర్యాంకులను బహిరంగంగా వెల్లడించవద్దని అధికారులకు సూచించినట్లు సమాచారం. పనితీరు మెరుగుపరుచుకోవడంపై అంతర్గతంగా దృష్టి సారించాలని, బహిరంగ విమర్శలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# మోదీ పీఎం అయ్యాక..

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించి.. మహాయుతి కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో దేవేంద్ర ఫడణవీస్ మహారాష్ట్రకు తొలి భాజపా ముఖ్యమంత్రి అయ్యారు. 2016లో అస్సాంలో విజయం సాధించి ఈశాన్య ప్రాంతంలో భాజపా తన ప్రాబల్యాన్ని విస్తరించుకుంది. సర్బానంద సోనోవాల్ భాజపా తొలి ముఖ్యమంత్రి అయ్యారు. అనంతరం వరుసగా జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. 2016లో అరుణాచల్‌లో జరిగిన పలు నాటకీయ పరిణామాల తర్వాత భాజపా తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2016 జులైలో కాంగ్రెస్ నేత పెమా ఖండూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. సెప్టెంబర్‌లో ఆయన తన 33మంది ఎమ్మెల్యేలతో కలిసి భాజపా మిత్రపక్షమైన పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ (ప్పా)లో చేరారు. అనంతరం ఆ పార్టీ భాజపాలో విలీనం అవ్వడంతో 2016 డిసెంబర్‌లో సుస్థిర భాజపా ప్రభుత్వం ఏర్పడింది. పెమా ఖండూ సీఎంగా కొనసాగుతున్నారు. 2017లో మణిపుర్ ఎన్నికల అనంతరం నేషనల్ పీపుల్స్ పార్టీ (చీప్రా), నాగా పీపుల్స్ ఫ్రంట్ (చీఫ్రీ) ఇతర ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకొని భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీరెన్ సింగ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2018 ఎన్నికల్లో త్రిపురలోని లెఫ్ట్ ఫ్రంట్ దశాబ్దాల సుదీర్ఘ పాలనకు తెరదించి కాషాయ పతాకాన్ని ఎగరేసింది. బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో తొలి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2024లో ఒడిశాలో జరిగిన ఎన్నికల్లో బిజు జనతా దళ్‌ను ఓడించి తూర్పు భారతదేశంలోనూ మరో ముందడుగు వేసింది. మోహన్ చరణ్ మాఝీ భాజపా తొలి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. 2025 బిహార్ ఎన్నికల్లో భాజపా ఎన్డీఏ మిత్రపక్షమైన జేడీయూ సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నీతీశ్ ఈ ఏడాది ప్రారంభంలో రాజ్యసభకు వెళ్లారు. దీంతో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న భాజపా నేత సమ్రాట్ చౌధరీ ముఖ్యమంత్రి అయ్యారు. ఇటీవల(2026) పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికల్లో భాజపా భారీ విజయాన్ని సాధించింది. రాష్ట్రంలో తొలి భాజపా ముఖ్యమంత్రిగా సువేందు అధికారి బాధ్యతలు చేపట్టారు.

# ఏపీకి ఆరోగ్య రక్షణ కవచం

అప్రమత్తం చేస్తుంది. గాలి, నీరు, కీటకాలు, మట్టి ద్వారా వచ్చే వ్యాధులపై నిరంతర నిఘా ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తుంది. అంతర్జాతీయ ప్రయాణికులు రాకపోకలు సాగించే శంషాబాద్, విశాఖపట్నం విమానాశ్రయాలు, విశాఖ ఓడరేవుపై మంగళగిరిలోని ఎన్సీడీసీ పర్యవేక్షణ ఉంటుంది. ప్రమాదకర వైరల్ వ్యాధి 'ఎల్లో ఫీవర్' లాంటివి వ్యాపించకుండా 400 మీటర్ల పరిధిలో 'వెక్టార్ ఫ్రీ జోన్' ఏర్పాటు చేస్తుంది. ఆ పరిధిలో తిరిగే కీటకాలను పరీక్షించి వైరస్‌ల తీవ్రతపై అంచనాకు వస్తుంది. ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటుంది.

**అత్యాధునిక బీఎస్ఎల్- 2 ల్యాబ్..**

ఎన్సీడీసీ ప్రాంతీయ కార్యాలయంలో అత్యాధునిక బయో సేఫ్టీ లెవెల్- 2 (బీఎస్ఎల్- 2) ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణ ల్యాబ్‌లో గుర్తించలేని అనేక రకాల ఇన్ఫెక్షన్లను ఇక్కడ కచ్చితత్వంతో పరీక్షించే వీలుంది. గతంలో కరోనా లాంటి కొత్త వైరస్‌లు వచ్చినప్పుడు నమూనాలు పుణె, దిల్లీకి పంపి నివేదికల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. ఇప్పుడు మంగళగిరిలోని ఎన్సీడీసీ కేంద్రంలోనే పరీక్షలకు వెసులుబాటు దక్కనుంది. ఒక ప్రాంతంలో కొందరు అనారోగ్యానికి గురైనప్పుడు ఆ వ్యాధి కారకాన్ని వెతకడానికి బీఎస్ఎల్- 2 ల్యాబ్ సమర్థంగా పనిచేస్తుంది. గతంలో రాజమహేంద్రవరంలో బోదకాలు నిర్మూలన దిశగా నోడల్ పాయింట్‌గా ఈ కేంద్రం పనిచేసేది. అప్పట్లో ఫైలేరియా క్లినిక్‌లు, శిక్షణ ఇక్కడ నిర్వహించేవారు. రాజధానిలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుచేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో అక్కడి సిబ్బందిని మంగళగిరికి తరలించి, పూర్తి వసతులతో ఏర్పాటుచేస్తున్నారు.

## మొదటి పేజీ తరువాయి

### హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం. అండర్‌పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలి. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదు. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. పార్కింగ్ ఇబ్బందులు అధిగమించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నాం. ఔటర్ రింగురోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట.. ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా.. ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్‌ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు.

### ఉత్కంఠకు తెర.. టీవీకేకు వీసీకే మద్దతు

నిలిచిపోయింది. అనంతరం కాంగ్రెస్ (5), వామపక్షాలు (4) మద్దతు ఇస్తామని ముందుకువచ్చాయి. వీసీకే (2) కూడా మద్దతు ఇస్తుందని వార్తలు వచ్చాయి. అయితే అధికారికంగా ఈ రోజు లేఖ ఇచ్చింది. విజయ్ రెండు చోట్లా గెలవడంతో టీవీకే సంఖ్యాబలం 107. ఇక, ఇద్దరు సభ్యులున్న ఐయూఎంఎల్ నిన్న మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. ఈ రెండు పార్టీల మద్దతుతో టీవీకే శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

**లోక్‌భవన్‌కు విజయ్..**

ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సంఖ్యాబలం రావడంతో విజయ్ మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లారు. ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఆయన్ను కోరనున్నారు. మద్దతు ఇచ్చిన పార్టీల వివరాలు ఆయనకు సమర్పించనున్నారు.

### ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి లోకేశ్

వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం చేయగా.. అధికారులు శేషవస్త్రంతోపాటు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మహామండపం మొదటి అంతస్తులో జరిగిన ఓ ప్రైవేటు వేడుకకు మంత్రి హాజరయ్యారు. అక్కడ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఉన్నారు.

### సీఎం సువేందు అధికారికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు..

విజయంగా పవన్ అభివర్ణించారు. ముఖ్యంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మించిన బెంగాల్ గడ్డపై, ఆయన ఆశయాలకు అనుగుణంగా బీజేపీ అధికారం చేపట్టడం ఒక గొప్ప నివాళి అని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల పోరాటం తర్వాత లభించిన ఈ ఫలితం కార్యకర్తల కృషికి దక్కిన గౌరవమని కొనియాడారు. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయని... సువేందు అధికారి నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన ఆశించారు. హింస, అరాచకాలకు తావులేకుండా పారదర్శకమైన పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది అని చెబుతూ.. అమిత్ షా, నితిన్ నబిన్, సమిక్ భట్టాచార్యలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

### శ్రీశైలంలో యాత్రికులకు సైబర్ నేరగాళ్ల టోకరా

మోసపోయినట్లు బాధితులు గుర్తించారు. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల యాత్రికులను లక్ష్యంగా చేసుకొని నకిలీ వెబ్‌సైట్లతో సైబర్ నేరగాళ్లు ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

**సైబర్ మోసంపై స్పందించిన దేవస్థానం ఈవో**

దిల్లీ యాత్రికులకు జరిగిన సైబర్ మోసంపై శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాసరావు స్పందించారు. యాత్రికులకు అండగా నిలిచారు. వారికి ఉచిత వసతి, భోజనం, దర్శన ఏర్పాట్లు చేయించారు. భక్తుల నుంచి లిఖితపూర్వక ఫిర్యాదును దేవస్థానం పీఆర్వో తీసుకున్నారు. సైబర్ నేరగాళ్ల మోసం కేసు పెట్టాలని ఈవో శ్రీనివాసరావు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు దేవస్థానం తరపున తమకు ఉచిత వసతి, దర్శనం, భోజన ఏర్పాట్లు చేసిన ఈవో, సిబ్బందికి యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంకా ఎన్నేళ్లు ఈ చావులు..?


## గిరిజనుల ప్రాణాలకు విలువ లేదా?.. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్

**రోలుగుంట, సిటిజన్ టైమ్స్, మే :09**

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పరిధిలోని కొండ శిఖర గిరిజన గ్రామం నీల బంద లో విషాదం చోటుచేసుకుంది. గత నాలుగు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న రెండేళ్ల చిన్నారి డిప్పల సురేష్ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. సరైన సమయంలో వైద్యం అందకపోవడమే చిన్నారి మృతికి కారణమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన చిన్నారి తల్లిదండ్రులు డిప్పల కామేష్, డిప్పల శైలు గత సంవత్సరం జి.మాడుగుల మండలం మొలగరువు గ్రామం నుంచి వలస వచ్చి నీల బంద గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. తమ బిడ్డ మృతితో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఇదిలా ఉండగా గ్రామంలో మరో ఆరుగురు చిన్నారులు జ్వరాలతో బాధపడుతున్నారు. డిప్పల సురిబాబు(3), గెమ్మిల నవీన్(2), వంతల అఖిల్(2), డిప్పల రమేష్(8), కొర్ర ప్రవీణ్(2), కొర్ర రుక్తి(5) అనారోగ్యంతో ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. వెంటనే వైద్యసిబ్బంది గ్రామానికి చేరుకుని చికిత్స అందించకపోతే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నీలు బంద గ్రామంలో మొత్తం ఏడు కుటుంబాలకు చెందిన పీవీటీజీ కొందు గిరిజనులు నివసిస్తున్నారు. అయితే గ్రామానికి కనీస మౌలిక వసతులు కూడా లేవు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ గ్రామానికి చేరలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఆశా కార్యకర్త లేదు.. అంగన్వాడీ కేంద్రం లేదు.. జ్వరం వస్తే వైద్యం కోసం 13 కిలోమీటర్లు నడిచి బుచ్చింపేట పీహెచ్‌సీకి వెళ్లాల్సిన దుస్థితి ఉందని గిరిజనులు వాపోతున్నారు. అనారోగ్యంతో ఉన్న చిన్నారులను చేతుల్లో మోసుకుంటూ కొండ మార్గాల్లో నడవాల్సి వస్తోందని తెలిపారు. గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ.4 కోట్ల 10 లక్షల నిధులు మంజూరైనప్పటికీ



పనులు పూర్తి కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం ఎర్త్ వర్క్, గ్రావెల్ పనులు చేసి వదిలేయడంతో భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయిందని తెలిపారు. చివరకు గిరిజనులే శ్రమదానం చేసి దారిని సరిచేసుకున్నారని చెప్పారు. ఆర్ల నుంచి నీల బంద వరకు, అలాగే పిత్రిగడ్డ ప్రాంతానికి కూడా సరైన రహదారి లేక అంబులెన్స్ రాకపోకలు తీవ్ర ఇబ్బందిగా మారాయని పేర్కొన్నారు.ఒక చిన్నారి ప్రాణం కోల్పోయిన తర్వాత కూడా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని గిరిజన సంఘాలు మండిపడ్డాయి. వెంటనే నీల బంద గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి జ్వరాలతో బాధపడుతున్న చిన్నారులకు అత్యవసర వైద్యం అందించాలని డిమాండ్ చేశాయి. అలాగే మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రకటించాలని, గ్రామంలో మలతీయాన్ స్ప్రేయింగ్ చేపట్టాలని, దోమతెరలు పంపిణీ చేయాలని, ఆశా కార్యకర్త మరియు అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరాయి. పూర్తి స్థాయి బీటీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని, ఐటీడీఏ అధికారులు గ్రామాన్ని సందర్శించి



సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా నాయకుడు కే.గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, పీవీటీజీ సంఘ నాయకుడు గెమ్మిల వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కందుల నాగరాజుకు "తెలుగు శక్తి" శుభాకాంక్షలు

**పర్యటక ప్రదేశాలతో ఈ ఆలయాన్ని అనుసంధానం చేసి ప్రత్యేక ప్యాకేజీలు తేవాలి**

**శాశ్వత పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలి**

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**




**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే 09:**

శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, విశాఖపట్నం పాలకవర్గం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కందుల నాగరాజు ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ శనివారం ఉదయం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో కలిసి ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ విశాఖపట్నంలోని ప్రధాని పర్యటక ప్రదేశాలతో ఈ ఆలయాన్ని అనుసంధానం చేసి ప్రత్యేక ప్యాకేజీలు తీసుకురావడం ద్వారా భక్తులు సంఖ్యను పెంచవచ్చని అన్నారు. ఆన్లైన్ సేవలను బలోపేతం చేసి భక్తులు ఎక్కడి నుంచైనా సేవలు పొందేలా చూడాలని అలాగే ఆలయం చుట్టుపక్కల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతం తీర్చిదిద్ది నిరంతరం నిర్వహణ చేపట్టాలని రామ్ సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించడానికి చుట్టుపక్కల ప్రాంతంలో శాశ్వత పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ చర్యల ద్వారా నిత్యం వేలాది మంది భక్తులను ఆకర్షించి, ఈ క్షేత్రాన్ని మరింత పవిత్రంగా, భక్తులకు సౌకర్యవంతంగా మార్చవచ్చని అన్నారు. కలిసిన వారిలో ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు, బేబీ దన్వి, కే.వినోద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభావంతులు భావితరాలకు స్ఫూర్తిదాతలు - పల్లా



**గాజువాక, సిటిజన్ టైమ్స్, మే 09:-**

పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన గాజువాక నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాత గాజువాక టిడిపి కార్యాలయం వద్ద అభినందన సత్కార సభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని ఉత్తమ విద్యార్థులను సత్కరించారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు.ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు 6 వేలు,సెకండ్ క్లాస్ విద్యార్థులకు 4 వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పటితో పోల్చితే నేడు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది అన్నారు. ఇందుకు కర్త,కర్మ,క్రియ అన్నీ మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే కాకుండా 10, ఇంటర్ ఫలితాల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ఆయన చేపడుతున్న ప్రణాళికలు మంచి ఫలితాన్నిచ్చాయని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పాఠశాలలన్నింటిని ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి చేసే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ బడుల్లో చదువుకుంటే కలిగే ప్రయోజనాన్ని తెలియజేసేలా ఇటీవల ఫలితాల్లో విద్యార్థుల కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం పత్రికలు,టీవీల్లోనూ ఇచ్చిన ప్రకటనలు దేశవ్యాప్తంగా చరిత్ర సృష్టించాయని తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాజువాక, నడుపూరు, కణితి, గంగవరం, అక్కిరెడ్డిపాలెం,మింది, ఇస్లాంపేట, అగనంపూడి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంచి మనసు చాటుకున్న తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

**పెద్ద తిప్ప సముద్రం బి కొత్తకోట సిటీ టైమ్స్ మే 9**

పర్యాటక కేంద్రమైన హార్స్లీ హిల్స్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి తన వాహనంలో ఆసుపత్రికి తరలించి తన మంచి మనసుని చాటుకున్నారు ఒరిస్సాకు చెందిన నలుగురు శనివారం ఆటోలో పర్యాటక ప్రదేశం హార్స్లీ హిల్స్ సందర్శనకు వెళ్లారు సందర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్ లో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది ప్రమాదంలో ఇరువురి తీవ్రంగా గాయపడ్డారు ఆ సమయంలో అటుగా వస్తున్న తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి క్షతగాత్రులను చూసి హుటాహుటిన వారిని తన వాహనంలో తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించి తన మంచి మనసుని చాటుకున్నారు.



## వలస పక్షుల పరిరక్షణ మానవాళి బాధ్యత

**- సమస్త జీవరాశినీ కాపాడటమే మానవత్వం - ఏ జీవి అంతరించి నా మానవాళి కే నష్టం**

**- జీవులు పరిరక్షణకు సామాజిక వనాలు పెంచాలి**

**- జె వి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ**

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే 09:**



వలస పక్షుల పరిరక్షణ మానవాళి బాధ్యత అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. శనివారం ఉదయం విశాఖపట్నం లోని కొబ్బరి తోట దగ్గర ప్రపంచ వలస పక్షుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమస్త జీవరాశినీ కాపాడటమే మానవత్వం అన్నారు. ఏ జీవి అంతరించి నా మానవాళి కే నష్టం అని వివరించారు. జీవులు పరిరక్షణకు సామాజిక వనాలు పెంచాలి, ప్రధానంగా పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్లు పెంచాలి అని కోరారు. 2026లో ప్రపంచ వలస పక్షుల దినోత్సవం మే 9 రెండవ శనివారం (వసంతకాలం), ఉత్తరార్ధగోళ వలస పక్షుల కోసం, అక్టోబర్ 10, రెండవ శనివారం (శరదృతువు) దక్షిణార్ధగోళ వలస పక్షుల కోసం నిర్వహిస్తారు న్నారు. ఇది వలస పక్షుల సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తుంది అని వివరించారు. ఈ ఏడాది ఇతివృత్తం "ప్రతి పక్షి గణనలు - మీ పరిశీలనలు ముఖ్యం" అని పేర్కొన్నారు. ఇది పక్షుల రక్షణలో ప్రజా భాగస్వామ్యం అవసరమనె విషయాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం శీతాకాలంలో (అక్టోబర్-మార్చి) సైబీరియా, రష్యా వంటి విదేశాల నుండి వేలాది వలస పక్షులు కొల్లేరు సరస్సు (కృష్ణా-గోదావరి జిల్లాల మధ్య):నేలపట్టు, (నెల్లూరు జిల్లా) ఉప్పలపాడు, (గుంటూరు జిల్లా): కొరింగ (కాకినాడ):వీరన్నపాలెం (బాపట్ల జిల్లా) వీరాపురం (సత్యసాయి జిల్లా) వంటి ప్రాంతాలకు వస్తుంటాయి న్నారు. సైబీరియన్ కొంగలు, పెలికాన్లు పెయింటెడ్ స్టార్క్‌లు, గ్రేటర్ ఫ్లెమింగోలు, ఇండియన్ స్కిమ్మర్స్ , బార్-హెడెడ్ గీస్ ఈ పక్షులు సాధారణంగా గుడ్లు పెట్టి, పిల్లలను పొదిగి, శీతాకాలం ముగిశాక తిరిగి వెళ్ళిపోతాయి న్నారు. వీటి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సమన్వయకర్తలు ఐ కృష్ణ కుమారి, మంజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పోక్సో చట్టం లో సెక్షన్ 3,4 ఏమి చెబుతుంది..!




దేశంలో పిల్లలపై పెరుగుతున్న లైంగిక నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2012లో "పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం" (పోక్సో యాక్ట్)ను తీసుకొచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 3 మరియు సెక్షన్ 4లు ముఖ్యంగా "తీవ్రమైన లైంగిక వేధింపులు" కు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా వివరిస్తాయి. పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఈ చట్టం కఠిన శిక్షలను అమలు చేస్తోంది. పోక్సో చట్టంలోని సెక్షన్ 2(ఎ) ప్రకారం 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరినీ "పిల్లలు"గా పరిగణిస్తారు. సెక్షన్ 3 ప్రకారం, ఒక వ్యక్తి మైనర్‌పై శారీరకంగా లేదా ఇతర రూపాల్లో లైంగిక దాడికి పాల్పడితే అది "తీవ్రమైన లైంగిక వేధింపు"గా పరిగణించబడుతుంది. చర్య పూర్తిగా జరిగిందా లేదా అనే అంశం కాకుండా, ఏ మేరకు జరిగినా అది నేరంగానే పరిగణిస్తారు. ఈ చట్టం ప్రత్యేకత ఏమిటంటే ఇది లింగ తటస్థంగా ఉండటం. అంటే నిందితుడు పురుషుడు, మహిళ లేదా మరే వ్యక్తి అయినా సరే, పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే చట్టం ముందు సమానంగానే బాధ్యులవుతారు. సెక్షన్ 4 ప్రకారం, సెక్షన్ 3 కింద నేరం రుజువైతే కనీసం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది. కేసు తీవ్రతను బట్టి ఈ శిక్ష జీవిత ఖైదు వరకు పొడిగించే అవకాశం ఉంది. అదనంగా జరిమానా కూడా విధిస్తారు. 2019లో చట్టంలో చేసిన సవరణల తర్వాత, 12 ఏళ్ల లోపు బాలలపై అత్యంత ఘోర లైంగిక నేరాలు జరిగితే మరణశిక్ష విధించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం చేర్చింది. ఉదాహరణకు, ఒక స్కూల్ విద్యార్థిపై ఉపాధ్యాయుడు లేదా బంధువు లైంగిక దాడికి పాల్పడితే, బాధితుడు మైనర్ అయితే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేస్తారు. అదే విధంగా సోషల్ మీడియా ద్వారా మైనర్లను బెదిరించడం, అసభ్యకర వీడియోలు పంపించడం, లైంగిక ఉద్దేశ్యాలతో వేధించడం వంటి చర్యలు కూడా చట్ట పరిధిలోకి వస్తాయి. పిల్లలను ప్రలోభపెట్టి, బెదిరించి లేదా బలవంతంగా లైంగిక చర్యలకు గురిచేసినా కఠిన చర్యలు తీసుకుంటారు. ఇంకా, బాధిత బాలుడు లేదా బాలికపై విచారణ సమయంలో వారి గోప్యతను కాపాడటం, ప్రత్యేక కోర్టుల ద్వారా వేగంగా విచారణ జరపడం, పిల్లలకు అనుకూల వాతావరణంలో స్టేట్‌మెంట్ నమోదు చేయడం వంటి ప్రత్యేక నిబంధనలు కూడా ఈ చట్టంలో ఉన్నాయి. పిల్లలపై లైంగిక నేరాలను పూర్తిగా అరికట్టాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**జె. కనక దుర్గా లక్ష్మీ**
**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)**
**ఉత్తరాంధ్ర ఇంచార్జి**

## బొండాలు ధాన్యం కొనుగోలు చేయాలి



**అల్లవరం సిటిజన్ టైమ్స్.మే 9**

బొండాలు ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల పంట పొలాల గట్లు పై ధాన్య ఉండిపోయింది. దానివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మండపేట అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉండేది. ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాలో కలపడం వల్ల ఇక్కడ ధాన్యం కొనుగోలు చేయటం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు స్పందించాలని లేకుంటే రైతులు సోమవారం ఆందోళన చేయడానికి సిద్ధమవుతున్నారు.

## మొగళ్ళమూరులో విశ్వహిందూ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం..



**అల్లవరం సిటిజన్ టైమ్స్ మే 9**

మోక్షపురులలో మొదటిదైన అయోధ్యలో భవ్య దివ్య రామ మందిరం పూర్తయిన సందర్భంగా శ్రీరామచంద్ర ప్రభువుకు 33 కోట్ల శ్రీరామ నామం వ్రాసి సమర్పించడం ద్వారా కృతజ్ఞతలు తెలియజేసే అద్భుత కార్యక్రమంలో భాగంగా ది 12 .5. 2026 తేదీ మంగళవారం హనుమత్ జయంతి పర్వదినాన శ్రీ చెన్న మల్లేశ్వర కళాపరిషత్ ప్రాంగణం అమలాపురంలో 11 మంది పూజ్య మాతాజీలు, పూజ్య స్వామీజీల సమక్షంలో పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. స్వామివారికి అభిషేకాలు, పూజాది హోమాలు, మాతాజీ స్వామీజీల ఆశీ: ప్రసంగాలు, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరుగును. అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. మధ్యాహ్నం 4 గంటలకు శ్రీరామకోటి పుస్తకాల తో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ సభా స్థలి నుండి వై జంక్షన్ వరకు ఉంటుంది. కావున ఈ కార్యక్రమం లో యావన్మంది భక్తులు విచ్చేసి, స్వామివారి ప్రసాదం స్వీకరించి, స్వామివారి అనుగ్రహానికి కు పాత్రులు కావాలని ముక్కామల శ్రీరామాలయం లో జరిగిన సభ లో విశ్వహిందూ పరిషత్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు శ్రీ అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అల్లవరం మండల అధ్యక్షులు కట్టా నారాయణమూర్తి సత్యనారాయణ రాజు, నాగరాజు ,బొంతు వెంకటేశ్వరరావు, బాలశీ తిరుపతి ,కడలి శ్రీను, కట్టా జనార్ధన్ ఇంకా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ కనకమహాలక్ష్మి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

### భక్తులకు మెరుగైన సేవలు అందించండి.. ఎంపీ శ్రీ భరత్

### ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేద్దాం..-ఆధ్యాత్మిక భక్తి భావంతో తరించండి.

### ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్ .. పంచకర్ల రమేష్ బాబు

### నిరంతరం అమ్మవారు భక్తులు సేవలోనే తరిస్తాం.. నూతన చైర్మన్ కందుల






**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే 9**

నగరంలోని బురుజుపేటలో వెలిసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం ఉదయం అత్యంత అట్టహాసంగా నిర్వహించారు.. ముందుగా ఆలయానికి చేరుకున్న పాలక మండలి సభ్యులు అంతా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.. అనంతరం ముందుగా నిర్ణయించిన శుభ ముహూర్తాన చైర్మన్ గా కందుల నాగరాజు.. ఇతర పాలకవర్గ సభ్యులు తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు.. ఈవో శోభారాణి ఆధ్వర్యంలో ఆలయ ఏఈఓ రాజేంద్ర కుమార్ తదితర అధికారులు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.. అనంతరం వేదమంత్రాలు మృదు మధుర మంగళ వాయిద్యాలు నడుమ అర్చక స్వాములు పాలకమండలి సభ్యులకు ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**భక్తులకు మెరుగైన సేవలు అందించండి..:**

నూతన ధర్మకర్తల మండలి పదవీ ప్రమాణ స్వీకారం లో విశాఖ ఎంపీ శ్రీ భరత్.. జనసేన పార్టీ అర్బన్ ..రూరల్ అధ్యక్షులు శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పంచకర్ల రమేష్ బాబు లు పాల్గొని మాట్లాడుతూ పాలక మండలి సభ్యులంతా భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలన్నారు.. ఆధ్యాత్మిక భక్తి భావంతో ప్రతి ఒక్కరూ ముందుకు నడిచి భక్తులకు నిస్వార్ధంగా సేవలు అందించాలన్నారు.. ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయడంతో పాటు ఆలయ పేరు ప్రతిష్టలు మరింతగా పెరిగేలా చూడాలని, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వీరు ఆకాంక్షించారు.. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఎంపీ భరత్.. శాసనసభ్యులు పేర్కొన్నారు.

# బిచానా ఎత్తేసిన సంస్థకు

# 40 కోట్ల పరిహారమా?




### పోర్ట్ స్టేడియం లీజు వ్యవహారంలో భారీ కుంభకోణం

### బాధ్యులైన బొడ్డేటి కాశీ విశ్వనాథం, పోర్టు అధికారులపై సిబిఐ విచారణ జరపాలి

### పోర్ట్ స్టేడియం వెనుక నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించిన బహుళ అంతస్తుల భవనానికి అనుమతులు లేవు

### సింహాచలం దేవస్థానం భూములలో అక్రమంగా నిర్మాణం-కొనుగోలుదారుల నుంచి కోట్లలో వసూళ్లు

### ఇక్కడ బిచాణా ఎత్తేసిన సంస్థకు విజయవాడలో అత్యంత విలువైన భవాని ద్వీపం ఎలా ఇస్తారు ?

### జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే 9**

విశాఖ పోర్ట్ స్టేడియం లీజ్ కు తీసుకొని నిర్వహించ లేక చేతులెత్తేసిన వీ/ం.విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు థర్డ్ పార్టీ అసెస్మెంట్ పేరిట 40 కోట్లు కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్న విశాఖ పోర్టు యాజమాన్యంపై విచారణ జరిపి తక్షణమే ఆ డబ్బు చెల్లింపు ను నిలిపివేయాలని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం విశాఖలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశ్వనాథ్ స్పోర్ట్స్ సంస్థ యాజమాని బొడ్డేటి కాశీ విశ్వనాథం,బొడ్డేటి నరేంద్ర కుమార్ ల పైన నిబంధనలకు విరుద్ధంగా ఆ సంస్థ కి సహకరించిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారుల పైన సిబిఐ విచారణకు జరపాలని కోరారు.కోర్టు తీర్పులకు విరుద్ధంగా థర్డ్ పార్టీ అసెస్మెంట్ పేరిట అక్రమ మార్గంలో కోట్ల రూపాయలు కట్టబెట్టే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం నగరం నడిబొడ్డున జాతీయ రహదారిపై ఉన్న పోర్ట్ స్టేడియం ను లీజుకు తీసుకున్న మెస్సర్స్ విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం థర్డ్ పార్టీ అసెస్మెంట్ ముసుగులో నష్ట పరిహారం పేరుతో 40 కోట్ల రూపాయల వరకూ విశాఖ పోర్టు నుంచి కొట్టేయడానికి రంగం సిద్ధం అయ్యింది. పలు అక్రమాలు అన్యాయాలకు చిరునామా అయిన సంస్థ యజమాని బొడ్డేటి కాశీ విశ్వనాథం తో పోర్టు ఉన్నతాధికారులు కుమ్మక్కాయ్యారు. కాశీ విశ్వనాథం స్టేడియంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ కారణంగా పోర్టు యజమాన్యం న్యాయ పోరాటాల తరువాత లీజు ను రద్దుచేసి స్టేడియం ను పోర్టు స్వాధీన పరుచుకుంది. అయితే మొదటి నుంచి విశ్వనాథ్ స్పోర్ట్స్ సంస్థ యజమాని బొడ్డేటి కాశీ విశ్వనాథం తో కుమ్మక్కైన పోర్టు అధికారులు కొందరు ఇప్పుడు నష్టపరిహారం పేరిట మరో కుంభకోణానికి తెరలేపి దాదాపు 40 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని ఆ సంస్థకు కట్టపెట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి విశ్వనాథ్ సంస్థతో పాటు వారితో కుమ్మక్కైన సంబంధిత పోర్టు అధికారులు అందరిపైనా సిబిఐతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని మూర్తి యాదవ్ చెప్పారు.

**అక్రమ మార్గంలో పోర్టు స్టేడియం లీజు**

విశాఖ డైరీ ఉద్యోగులకు ఇల్లు కట్టించే ప్రాజెక్టు కాంట్రాక్ట్ తీసుకొని మధ్యలోనే వదిలేసిన కాశీ విశ్వనాథం ఇప్పటికే పలు ప్రాజెక్టులలో విఫలమయ్యారని గుర్తు చేశారు. విశ్వనాథ్ సంస్థ విశాఖ భీమిలి బీచ్ రోడ్ లో అక్రమంగా నిర్మించిన గోకార్టింగ్ ను గత వైసిపి ప్రభుత్వం ప్రోక్లైనర్ లతో కూల్చివేసి తొలగించిందని, బీచ్ షాట్స్ సంబంధించిన మరో ప్రాజెక్టులో కూడా విఫలమయ్యారని చెప్పారు.అయితే విచిత్రంగా కొందరు పోర్టు అధికారులను లొంగ దీసుకుని 2023 లో పోర్ట్ స్టేడియం ను విశ్వనాథ్ సంస్థ లీజుకు తీసుకుంది. ఇందులో పెద్ద ఎత్తున ఉల్లంఘన లు జరిగాయి. లీజు నిబంధనలకు విరుద్ధంగా ఈ సంస్థ పోర్టు స్టేడియం ను సబ్ లీజ్ లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా పలు అక్రమ కట్టడాలు నిర్మాణాలను చేపట్టింది. ఈ కారణంగా 2025 వ సంవత్సరంలో విశ్వనాథ స్పోర్ట్స్ సంస్థ నిర్మించిన స్విమ్మింగ్ పూల్ లో ఒక బాలుడు నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందారు. వెంటనే స్పందించిన భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్షం నాయకుడు కూడా ఆయన విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు విశ్వనాథ సంస్థ ఉల్లంఘన పై అక్రమాలపై ఫిర్యాదు చేశారు. విశ్వనాథ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లీజు కి ఇచ్చిన పోర్ట్ స్టేడియం నిర్వహణపై పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో పోర్టు యాజమాన్యం లీజు ను రద్దు చేసింది.న్యాయ వివాదాల తర్వాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్ 20280, 20282 ఆఫ్ 2025 విచారణ తరువాత పోర్టు యాజమాన్యానికి రావాల్సిన బకాయిలు బ్యాంకు గ్యారంటీ సుమారు నాలుగు కోట్ల రూపాయల పై మూడు వారాల గడువు ఇచ్చింది. ఆ డబ్బు వసూలు కై శ్రద్ధ చూపని పోర్టు అధికారులు తిరిగి విశ్వనాథ్ కు భారీ మొత్తం ఇచ్చే ప్రయత్నం చేయటం భారీ కుంభకోణానికి దారితీస్తుంది అని మూర్తి యాదవ్ హెచ్చరించారు.

**స్టేడియం స్వచ్ఛందంగా అప్పగింత... తెర వెనకనుంచి కోట్లలో పరిహారానికి పైరవీలు..:** అయితే, విశ్వనాథ్ స్పోర్ట్స్ సంస్థ యజమాని విశ్వనాథం పోర్ట్ స్టేడియం ను నిర్వహించ లేక స్వచ్ఛందంగా పోర్టు యాజమాన్యానికి అప్పగించారని, ఈ మేరకు వాణిజ్య వివాదాల ప్రత్యేక జడ్జి కోర్టులో సీఏఓపి నెంబర్.38/2025 తో మరో కేసు దాఖలు చేశారు. దీనిపై 2026 ఏప్రిల్ 16వ తేదీన ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ డి విజయ్ గౌతమ్ తీర్పు చెబుతూ, విశ్వనాథ్ స్పోర్ట్స్ సంస్థ స్వచ్ఛందంగా పోర్ట్ స్టేడియం ను పోర్టుకు అప్పగిస్తున్నందున కోర్టు యజమాన్యం ఎటువంటి తీవ్ర చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ మేరకు విశ్వనాథ స్పోర్ట్స్ సంస్థ ఫిబ్రవరి 2వ తేదీన పోర్ట్ స్టేడియం ను స్వాధీన పరుస్తున్నట్లు రాసిన లేఖను న్యాయమూర్తి ఉటంకించారు. ఇంతవరకు అంతా బానే ఉన్నా ఇక్కడే అసలు కథ మొదలైంది. పదేళ్లపాటు పోర్ట్ స్టేడియం లీజు పొందిన విశ్వనాథ సంస్థ ఎంతో మందికి కోట్ల రూపాయల అడ్వాన్సులు తీసుకొని సబ్ లీజులకు ఇచ్చేసింది. నిబంధనలకు విరుద్ధంగా లీజు ఒప్పందాలను ఉల్లంఘిస్తూ పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టింది. ఇప్పుడు వీటన్నిటినీ సాకుగా గా చూపించి పోర్టు యాజమాన్యం నుంచి కోట్లలో పరిహారం కోరుతోంది. కోర్టు విచారణ సమయాల్లో పరిహారం గురించి ఎక్కడా ప్రస్తావించని విశ్వనాథ సంస్థ తమకు అనుకూలురైన కొందరు అధికారుల ద్వారా పరిహారానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. కొందరు అధికారులతో కుమ్మక్కై తన సంస్థ లీజుకు తీసుకున్న స్టేడియం ను వదిలేయడం వల్ల భారీగా నష్టపోయానని నష్టపరిహారం ఇప్పించాలని కోరినట్లు తెలిసింది. పోర్ట్ స్టేడియం ను విధ్వంసం చేసిన విశ్వనాథ సంస్థ నుంచి పోర్టు యాజమాన్యం నష్ట పరిహారాన్ని వసూలు చేయాలి. అందుకు విరుద్ధంగా పోర్టు తిరిగి డబ్బులు ఇవ్వడం అంటే అది అక్రమం, అన్యాయం, అవినీతి అవుతుంది. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా సిబిఐ ,సెంట్రల్ విజిలెన్స్ కమిషన్లను కోరుతున్నా అని అన్నారు.

**జీవీఎంసీ కి పోర్టు 600 కోట్లకు పైగా బాకీ..:** విశాఖ పోర్ట్ అథారిటీ మహా విశాఖ నగరపాలక సంస్థకు 600 కోట్లకు పైగా బకాయి పడింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కావడంతో జీవీఎంసీ అధికారులు బకాయి వసూలు చేసే ధైర్యం చేయటం లేదు. దీంతోపాటు విశాఖ నగరవాసులకు కాస్త కోస్తా సేవలందించే పోర్టు ఆసుపత్రిని నిధుల కొరత పేరిట యాజమాన్యం ప్రైవేటీకరించింది. పోర్టు పాఠశాలను, డి ఎల్ బి కళాశాలలను మూసివేసింది.నిధులు లేవన్న సాకుతో జీవీఎంసీ కి కట్టాల్సిన డబ్బు కట్టకుండా ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి ,విద్యాసంస్థలనును మూసేసిన పోర్టు యాజమాన్యం ఒక ప్రైవేటు వ్యక్తికి కోట్ల రూపాయల పరిహారాన్ని చెల్లించేందుకు సిద్ధం కావటం అంటే బహిరంగంగా అవినీతి అక్రమాలకు పాల్పడటమే.

**వివాదాస్పద సింహాచలం దేవస్థానం స్థలంలో పోర్టు సహకారంతోనే బహుళ అంతస్తుల నిర్మాణం**

ఇదే విశ్వనాథ సంస్థ యజమానికి పోర్ట్ స్టేడియం వెనుక సింహాచలం దేవస్థానం తో వివాదం ఉన్న స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా పోర్టుకు చెందిన గ్యాస్ గోడౌను ను మూసేసి బహుళ అంతస్తుల భవనానికి పోర్ట్ అధికారులు అనుమతులు ఇప్పించారు. ఈ స్థలం విలువను తగ్గించి చూపించి జీవీఎంసీ కి చెల్లించాల్సిన వి ఎల్ టి ని కూడా సక్రమంగా కట్టలేదు.సింహాచలం దేవస్థానం నుంచి నిరభ్యంతర పత్రము తో పాటు భూ వినియోగ మార్పిడి కూడా లేకపోవడం దానిపై లిఖితపూర్వక ఫిర్యాదులు ఉన్నాయి. ఆ వ్యవహారం పైన విచారణ జరపాలని కోరుతున్నాను. వైసిపి ప్రభుత్వం లో ఆ పార్టీ నేత విజయసాయిరెడ్డి సిఫార్సుల ఆధారంగా విశ్వనాథ సంస్థ ఈ అక్రమాలకు పాల్పడింది. బహుళ అంతస్తులు భవనానికి సరైన దారి లేని కారణంగా పోర్టు లీజ్ కి ఇచ్చిన గ్యాస్ గోడౌన్ మూసేసి దాన్నే దారి గా చూపించి అనుమతి వచ్చేట్లు చేశారు. అయితే ఇప్పటికీ ఆ అంతస్తులు భవనం పూర్తి కాలేదు . నిర్మాణం పనులు మధ్యలో ఆగిపోయాయి. ఈ నిర్మాణం పేరిట విశ్వనాథ సంస్థ యజమాన్యం నగరంలో పలువురు దగ్గర నుంచి కోట్ల రూపాయల్లో అడ్వాన్సులు తీసుకొని సమాధానం చెప్పడం లేదు. ఈ భవనంలో ప్లాట్ల కోసం తీసుకున్న కోట్ల రూపాయల అడ్వాన్సులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ అక్రమాలపై ఇప్పటికే కొందరు రేరాకి ఫిర్యాదు చేయగా అక్కడ నుంచి ఆదేశాలు కూడా వచ్చాయి.ఈ వ్యవహారం పైనా విచారణ జరపాల్సిన అవసరం ఉందని అన్నారు.

**పోర్ట్ స్టేడియం స్వాధీనం చేసిన సంస్థకు విజయవాడ భవాని ఐలాండ్ ఎలా ఇస్తారు?..:** పదేళ్ల పాటు పోర్టు స్టేడియంలో లీజ్ కు తీసుకొని నడపలేక అక్రమాలకు పాల్పడి రెండేళ్లకే తిరిగి పోర్ట్ కు స్టేడియం ను అప్పగించిన...విశాఖ డైరీ ఉద్యోగుల గృహ నిర్మాణం పూర్తి చేయలేకపోయిన...ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి గోకార్టింగ్ నిర్వహించి మూసేసిన విశ్వనాథ సంస్థ ఒకరకంగా దివాలా తీసినట్టే. అటువంటి సంస్థకు రాష్ట్ర రాజధానిలో అత్యంత కీలకమైన భవాని ఐలాండ్ టూరిజం ప్రాజెక్టును నిబంధనలకు విరుద్ధంగా కారు చవకగా కట్టబెట్టడం దారుణం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ప్రముఖులను ప్రలోభ పెట్టి పైరవీలు చేసే విశ్వనాథ్ సంస్థ యాజమాని బొడ్డేటి కాశీ విశ్వనాథం ఆర్థిక పరిస్థితిని, ప్రాజెక్టు సమర్ధతను దృష్టిలో ఉంచుకొని భవాని ఐలాండ్ లీజు రద్దు చేయాల్సిందిగా కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాశీ విశ్వనాథం కు ఈ లీజు ఇప్పించడం లో కీలక పాత్ర పోషించిన సంబంధిత అధికారుల పైన విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని మూర్తి యాదవ్ చెప్పారు.

# పట్టణ పేదల సంక్షేమానికి

# మరో ముందడుగు

### రామచంద్రపురంలో త్రిబుల్ ఆర్ సెంటర్

### ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ మే 9**

రామచంద్రపురం పట్టణంలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ (రిడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. పట్టణంలో ఉపయోగించకుండా ఉన్న పాత బట్టలు, బొమ్మలు, లెదర్ వస్తువులు, చెప్పులు, బ్యాగులు, పుస్తకాలు, గృహోపకరణాలు వంటి వస్తువులను సేకరించి అవసరమైన వారికి అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఆర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. వినియోగంలో లేని వస్తువులను వృథా చేయకుండా తిరిగి ఉపయోగించే విధానాన్ని ప్రజల్లో అలవాటు చేయడం ద్వారా వ్యర్థాల నియంత్రణకు తోడ్పాటు అందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఒకరి వద్ద అవసరం లేని వస్తువు మరొకరికి ఉపయోగపడేలా చేయడం గొప్ప సామాజిక సేవ. ప్రజలు ఈ కేంద్రాన్ని విస్తృతంగా వినియోగించుకొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న వస్తువులను సెంటర్‌కు అందజేసి పేద, నిరుపేద కుటుంబాలకు తోడ్పాటు అందించాలని కోరారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ఆర్ రాజు, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కంచుమర్తి బాబూరావు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గణేష్ శర్మ, ఏఎంసీ డైరెక్టర్ నారాపురెడ్డి బలరాం, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, ద్రాక్షారామం మాజీ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, మాజీ కౌన్సిలర్ అల్లం శ్రీనివాస్, పలివెల రాజు, కూటమి పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి

# అత్యంత ప్రాధాన్యత

### ప్రజా దర్బార్‌లో మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్**
**జిల్లా బ్యూరో ఇంచార్జ్ నాగ శ్రీనివాస్ మే 9**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగం "ప్రజా దర్బార్" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నియోజవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతిపత్రాలను మంత్రికి నేరుగా అందజేశారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు తదితర సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీని మంత్రి సుభాష్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారం కల్పించడమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల కష్టాలను తెలుసుకుని ప్రత్యక్షంగా స్పందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# కాకినాడలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

## ప్రారంభించిన సినీనటి మృణాల్ ఠాకూర్





**కాకినాడ( సిటిజన్,టైమ్స్)మే 9**

కాకినాడ నగరంలో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ చెన్నై షాపింగ్ మాల్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. దీనిని సినీనటి మృణాల్ ఠాకూర్ ప్రారంభించి షాప్ అంతా తిరిగి సందడి చేసింది. 29వ షోరూంను కాకినాడలో ఏర్పాటు చేయడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని యజమానులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. సందర్భంగా మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించిన చెన్నై షాపింగ్ మాల్ వస్త్ర ప్రపంచం నేడు కాకినాడ గుమ్మంలో కొలువు తీరిందన్నారు. పట్టు ఫ్యాన్సీ, రెడీమేడ్ ఒకటేమిటి లక్షల డిజైన్లు ఇప్పుడు సరికొత్త హంగులతో మగువల మనసు దోచే కంచి పట్టు చీరల వరకు అన్ని వెరైటీలు అందుబాటులోకి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వనమాడి ఉమా శంకర్, షాపింగ్ మాల్ నిర్వాహకులు ఎం వెంకటరెడ్డి, కృష్ణ రావు , తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన అయితాబత్తుల సుభాషిణి

## వై.ఎస్. షర్మిలారెడ్డి కి లేఖ..



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 9**

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పదవికి ,పి.సి.సి. సభ్యత్వానికి, పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు అయితా బత్తుల సుభాషిని ఒక ప్రకటనలో తెలిపారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ పదవికి పి.సి.సి. సభ్యత్వానికి, పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాని, రాజీనామాను దయచేసి ఆమోదించవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు. గతంలో నాకు 2019, 2 024 లో జరిగిన సాధారణ ఎన్నికలలో నాకు అమలాపురం అసెంబ్లీ యం.ఎల్.ఏ. అభ్యర్థిగా 2సార్లు పోటీచేసే అవకాశం కల్పించి, నియోజకవర్గ ఇన్చార్జ్ పదవి, కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయిలో వివిద పదవులు నిర్వహించే భాద్యతలు అప్పగించినందుకు పార్టీలో ఇన్నాళ్ళు నాకు సేవలందించే అవకాశము కల్పించినందుకు మీకు నా ధన్యవాదములు తెలియజేయుచున్నానని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులకు, రాష్ట్ర నాయకులకు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులకు,కార్యవర్గానికి, ఇతర నాయకులకు, నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నాపట్ల మీరు చూపిన అభిమానానికి నాకు అందించిన సహాయ సహకారాలకు, ఆదరణకు ,మీకు, ప్రతి ఒక్కరికి పేరుపేరున నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ సుభాషిని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**ఉప్పలగుప్తం. సిటిజన్ టైమ్స్. మే 9**

అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, కూనవరం గ్రామం లో పెద్ద కాలువ ఎగువ రేవు సన్నిధి నందు ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ శిలా(ప్రాణ)ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు యాళ్ల దొరబాబు బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనలేని ఇరిగేషన్ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ మే 9**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విలస గ్రామ పంచాయితీ పరిధిలో సిరిపల్లి నుండి అమలాపురం వైపు ప్రవహించే ప్రధాన పంట కాలవపై ప్రైవేటు వ్యక్తులు కల్వర్ట్ (చిన్న వంతెన) నిర్మాణ పనులు చేపట్టడం పట్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామం చివరలో లేఅవుట్ అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ నిర్మాణానికి సంబంధించి అధికారిక అనుమతులు ఎవరు ఇచ్చారో తెలియకపోవడం వివాదాస్పదంగా మారింది.

రైతుల వివరాల ప్రకారం ప్రస్తుతం నిర్మిస్తున్న వంతెన బాటం కాలవ లోతు కంటే ఎత్తుగా ఉండటంతో భవిష్యత్తులో నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వర్షాకాలంలో కాలవ నీరు కిందకు సక్రమంగా వెళ్లక పంట పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్మాణ పనులను పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. కాలవ వెడల్పు, నీటి ప్రవాహ సామర్థ్యం, భవిష్యత్ అవసరాలను పరిగణలోకి తీసుకోకుండా పనులు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల నుండి కల్వర్ట్‌కు డిజైన్ మరియు డ్రాయింగ్ అప్రూవల్ రాకుండానే నిర్మాణ పనులు ప్రారంభించడమేకాక, ప్రభుత్వానికి సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించకుండా పనులు చేపట్టడం వలన భవిష్యత్తులో రైతులకు



సాగునీరు అందక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే ఈ నిర్మాణ పనులను నిలిపివేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే "ప్రజా సమస్యల ప్రజావేదిక" కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.



అధికారులను ఫోన్ ద్వారా రెండు మూడు పర్యాయాలు సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన లభించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# బలవంతపు భూసేకరణను అడ్డుకుంటాం!




**కోటపాడు, సిటిజన్ టైమ్స్, మే 09**

కె కోటపాడు మండలం ఆర్లి పంచాయతీ పరిధిలో ఎస్ ఇ జెడ్ లకు భూములు ఇచ్చేది లెదంటు శనివారం ఆర్లి గ్రామంలో వ్యవసాయమే ముద్దు ఎస్ ఇ జె డ్ వద్దు అనె పోస్టర్ ను పట్టు కుని రైతులు కూలీలు పెద్ద ఎత్తున అందోళన చేసారు, అనంతర సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న రైతు సంఘం.జిల్లా కోశాధికారి గండినాయన్ బాబు సిఐటియు మండల కార్యదర్శి ఇర్లే నాయుడుబాబు మద్దతుగా పాల్గోని మాట్లాడారు బలవం తంగ భూసేకరణ చేపడితే రైతులు నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు భూములు ఇచ్చేది లేదని రైతులు ఆందోళన చేస్తున్న మరో పక్క ఎమ్మెల్యే గ్రామాలు నుండి కొంతమంది రైతులను శుక్రవారం ఆర్ డి ఓ దగ్గరకు తీసుకు వెళ్ళి భూములకు ఎంత ధర ఇస్తారో చేప్పాలని ఆర్ డి ఓ ను అడగడం హాస్యస్పదమన్నారు భూములు ఇచ్చేది లెదంటు అందోళన చేస్తుంటే ధర కోసం అడగడం అన్యాయ మన్నారు గత సంవత్సరం ఎ ఇ జెడ్ ల కు భూములు తీసు కుంటామని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేప్పిన ప్పటినుండి రైతులు ఆందోళన రూపంలో తెలియ జేస్తు పలు మార్లు ధరఖాస్తులు పెట్టుకుని వ్యతి రేకించడం జరుగుతుందని తెలిపారు అయిప్పటికి సెజ్ లకు భూములు తీసుకుంటామని భూములు ఇవ్వని రైతులపై కేసులు పెట్టిస్తామని స్తానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రైతులను బెదిరి స్తున్నారని ఇటువంటి బెదిరింపులకు ఆర్లి,పంచాయతీ లోని రైతులు భయ పడ బోరని అన్నారు ఎస్ ఈ జెడ్ లకు భూ కేటాయింపులు చేయాన్ని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఎస్ ఈ జెడ్ నిర్మాణానికి కావలసిన 1012 ఎకరాలు భూమి ఆర్లి, చింతపాలెం గరుగుబిల్లి రెవిన్యూ పరిధిలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి ఎస్ ఈ జెడ్ లకు కేటా యింపులకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. 602 మంది రైతుల నుండి 700 ఎకరాలు డిఫారం మెట్టు భూములు, అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ (గ్రీన్ బెల్ట్ ) కు మొక్కల పెంపకం కోసం కేటాయించిన 300 ఎకరాలు, మొత్తం కలిపి 1200 ఎకరాలు పైగా ఎస్ ఈ జడ్ కోసం కేటాయించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే అచ్చుతాపురం ఎరియాలో 9,500 పరవాడ ప్రాంతంలో ని 2,500 ఎకారాలు భూములు ఎస్ ఈ జడ్ లకు కేటాయింపులు జరిగాయని అక్కడ పూర్తి స్థాయిలో కంపెనీలు నిర్మాణం జరగలేదన్నారు. కోద్దిపాటి భూముల్లో, నిర్మాణం జరిగిన కంపినిలు కూడా విదేశాల్లో నిషేదించిన కంపెనీలను ప్రమాద కరమైన కంపెనీలను ఇక్కడకు తీసుకు వచ్చి నిర్మాణాలు చేసారని తెలిపారు. దీని వలన అప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కంపెనీల ద్వారా వచ్చే వ్యర్ధాలను అక్కడ సముద్రలోకి వదలి పెడుతు న్నారని మరి ఇక్కడ అదే ప్రమాద కరమైన కంపెనీలు తీసుకోస్తె వ్యర్ధాలను ఎక్కడకు పంపిస్తారో స్పష్టం చేయాలని ప్రశ్నించారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మించి విషం చిమ్మే కంపెనీలు తీసుకువచ్చి ప్రజలు ప్రాణాలను పచ్చటి పంట పోలాలను నాశనం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని,తెలిపారు.భూములు కేటాయింపు జరగిన ప్పుడే ఏ కంపినీలు పెడాతారో ముందుగా రైతులకు తెలియ జేయాలని కోరారు. భూసేకరణకు రైతుల నుండి అనుమతి పొంది, వారి భూమితో పాటు వారి భూమి లోని చెట్లకు కూడా నష్టపరిహారం అందించిన తర్వాతే భూమిని ఎస్ ఈ జెడ్ కోసం కేటాయింపు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే రైతులకు చేబున్నారని అసలు రైతులు భూములు ఇవ్వబోమని చేప్పినప్పుడు రైతులను బలవంతం చేయడం దెనికని ప్రశ్నించారు ఎస్ ఈ జడ్ పేరుతో ప్రజలు జీవితాలను నాశనం చేసె ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఇది నమ్మి రైతులు మోస పోవద్దని అన్నారు. జిల్లాలోని మాడుగుల నియోజక వర్గంలో అత్యధిక రిజర్వేయర్లు ఉన్నాయని అత్యదిక భూములు వ్వసాయానికి యోగ్యమైన భూములని అభూముల్లో పరిశ్రమలు పెట్టె కన్నా వ్వవసా యానికి అనుభంద మైన శ్రమలు వ్వవసాయాన్ని ఎలా అబివృద్ధి చేయాలో అలోచించాలని కోరారు ఇప్పటికే పరవాడ అచ్చుతాపురం ఎరియా సెజ్జల్ వలన జరిగే ప్రమాదాలు మోసాలు స్థానికులకు ఉపాధి ఇవ్వకుండా ఎలా మోసం చేస్తు న్నారో మనం చూస్తున్నా మని,తెలిపారు ఇక్కడ కూడా అదే పరిస్థితి ఎర్పడు తుందని అన్నారు రైతులు ఎట్టి పరిస్థితు ల్లోనూ భూములు ఇవ్వబోరని ఎమ్మెల్యే రైతులను బలవంతం చేస్తె రైతులు నుండి ప్రతిఘటన తప్పదని రైతులు హెచ్చరించారు ఈకార్యక్రమంలో ఆర్ ఎ పాత్రుడు కక్కల శివ తాళ్ళ నాగేస్ సిముసురు రాము ఇమంది రాజు తో పాటు అధికసంఖ్యలో మహిళలు పల్గోన్నారు.

# బిజెపి జిల్లా సన్నాహక సమావేశం

## 23 24 తేదీల్లో జరిగే సమావేశంపై సమీక్ష



**అమలాపురం సిటిజన్ టైమ్స్ జిల్లా బ్యూరో ఇన్చార్జ్ నాగ శ్రీనివాస్. మే 9**

భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ మే 9 న జిల్లా ప్రశిక్షణ వ్యవస్థల ఇన్చార్జిల సమావేశం అమలాపురం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ హాజరయ్యారు. ఈనెల 23,24 తేదీలలో బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భట్లపాలెం అమలాపురం) జరిగే జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి అరిగెల నాని, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా కార్యదర్శి మోకా ఆదిలక్ష్మి, పట్టణ అధ్యక్షులు అయ్యల భాస్కర్,, ఆకుమర్తి బేబీ రాణి, చిట్టూరి రాజేశ్వరి, బండి శ్రీనివాస్, పావులూరు వెంకట్, డి.శ్రీనివాస్, మన్నే సూర్య, కృష్ణ సుందర్ తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందపల్లి మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థాన ధర్మకర్తచే ప్రమాణస్వీకారం చేయించిన బండారు శ్రీనివాస్





**కొత్తపేట సిటిజన్ టైమ్స్ జిల్లా బ్యూరో ఇన్చార్జి నాగ శ్రీనివాస్. మే 9**

మండలం లోని మందపల్లి గ్రామంలో మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత గోవా గవర్నర్ గా ఉన్న పూసపాటి అశోక్ గజపతిరాజు ఫ్యామిలీ ఫౌండర్ గా ఉన్న శ్రీ మందేశ్వర(శనేశ్వర)స్వామి వారి నూతన ధర్మకర్తలమండలి సభ్యులుగా కొత్తపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కోటిపల్లి సుబ్బలక్ష్మి సుబ్బారావు చే కొత్తపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ విశేష ప్రజాదరణ పొందిన ఈ క్షేత్రం అభివృద్ధికి ధర్మకర్తలమండలి సభ్యులందరూ ఏకతాటిపై కృషి చేయాలని సూచించారు.ఆనంతరం బండారు శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆకుల రామకృష్ణ, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, దరణాల రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బోక్క ఆదినారాయణ,తులా రాజు, ధర్మకర్తలమండలి సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కాకినాడకు మంచి ర్యాంకు

## రావాలంటే ప్రజల సహకారం అవసరం

## కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ(సిటిజన్ టైమ్స్) మే 9**

కాకినాడ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ స్థానంలో నిలిపేందుకు ప్రజలందరూ సహకరించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. శుక్రవారం నగరంలోని ఎల్విన్‌పేట ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.డ్రైన్లు ప్రతిరోజూ శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ ఆదేశించారు. డ్రైన్లలో చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే ఇంద్రపాలెం లాకుల వద్ద నుంచి ప్రతాపనగర్ బ్రిడ్జి వరకు ఉన్న మార్గాన్ని ఇటీవల పూర్తిగా శుభ్రం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఆ ప్రాంతంలో మళ్లీ ఎవరూ చెత్త వేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సత్తిబాబుకు సూచించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారులపై చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కాకినాడ నగరానికి మంచి ర్యాంకు రావడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

## ప్రారంభమైన సిగ్నల్ వ్యవస్థ -ఎన్నో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ కష్టాలకు అడ్డుకట్ట

## నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాలకనుగుణంగా ప్రత్యేక దృష్టి చేపట్టిన అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు








**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ మే 9**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వాహనదారులు, పాదచారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ నూతన వ్యవస్థతో పట్టణంలో ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరించబడటమే కాకుండా, ప్రమాదాల నివారణకు మార్గం సుగమమైంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు పట్టాలెక్కడంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాలు అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు విశేష కృషి చేశారు. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి ఈ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. దీనివల్ల ఏళ్ల తరబడి ట్రాఫిక్ జాంలతో సతమతమవుతున్న స్థానికులకు పెద్ద ఉపశమనం లభించినట్లయింది. ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నరాని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించేలా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, సిగ్నల్స్ వద్ద పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వ్యవస్థ ప్రారంభంతో నాగర్ కర్నూల్ పట్టణం మరింత సుందరంగా, క్రమశిక్షణతో కూడిన రవాణా వ్యవస్థగా రూపుదిద్దుకుంటోంది అని చెప్పారు.

## మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా అందించిన ఎమ్మెల్యే నల్లారి



**మదనపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 9. సిటీజన్ టైమ్స్.**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తరఫున మంజూరైన రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శనివారం అందజేశారు. గుర్రంకొండ మండలం మొరవపల్లికు గ్రామానికి చెందిన ఈ. గంగరాజు మూడు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందారు. శనివారం ఉదయం 10 గంటలకు నగిరిపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గంగరాజు భార్య ఈ. నాగమణికి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి స్వయంగా రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని,బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని అమలు చేస్తోందని,నాగమణి కి ప్రభుత్వం తరఫున మరిన్ని సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. బీమా చెక్కు అందుకున్న నాగమణి కష్టకాలంలో ఆదుకున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము లో గుర్రంకొండ మండల టిడిపి అధ్యక్షుడు జగదీష్, పీలేరు మండల అధ్యక్షుడు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ దిలీప్ , జై సూర్య, స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నానమ్మ కు తలకొరివి పెట్టిన మనవరాలు...

**రాజోలు సిటిజన్ టైమ్స్ మే 9**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం లోని రాజోలు గ్రామంలోని సుందరమ్మ చెరువు గట్టు ప్రాంతంలో నివశిస్తున్న గాలిదేవర సత్యవేణి (75) మృతదేహానికి అవివాహితరాలైన మనవరాలు గాలిదేవర రేణుక తలకొరివి పెట్టిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. కిడ్నీల సమస్యలతో బాధపడుతు సత్యవేణి ఈరోజు ఉదయం మృతి చెందడంతో మనవరాలు రేణుక తలకొరివి పెట్టిన సంఘటన చోటుచేసుకుంది. మృతురాలు సత్యవేణి - పురుషోత్తమరావు దంపతులకు శ్రీనివాస రావు ఒక్కడే కుమారుడు. శ్రీనివాస్ కి ఇద్దరు కుమార్తెలు...వీరిలో పెద్ద కుమార్తె వివాహితురాలై వేరే చోట భర్త పిల్లలుతో స్థిరపడింది.చిన్న కుమార్తె కు ఇంకా వివాహం కాలేదు. తన తండ్రి శ్రీనివాస్ 2021 లో కరోనా తో మరణించారని, తన తండ్రిని కనీసం చివరి చూపు కూడా చూసుకోలేని నిస్సహాయ స్థితిలో తన తండ్రి దహన సంస్కారాలు జరిగాయని,తన తండ్రి లేకపోవడంతో తన నానమ్మ కు తలకొరివి పెట్టడం తన పితృ ఋణం తీర్చుకున్న భావన కలిగిందని రేణుక కన్నీటి పర్యంతం అయింది. ఇలా స్మశానానికి వెళ్ళి తన నానమ్మ కు తలకొరివి పెట్టడాన్ని చూసిన అందరు కన్నీరు పెట్టుకున్నారు.





## సహకార శాఖలో పారదర్శకంగా ప్రమోషన్లు, పోస్టింగులు

### - ఉద్యోగులకు సమయానికి పదోన్నతులు - వారి ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,సిటిజన్ టైమ్స్, మే 9**

సహకార శాఖలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది వివిధ కేడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, పదోన్నతులు పొందిన ఉద్యోగులు విజయవాడలో వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు పదోన్నతులు త్వరితగతిన మంజూరు చేయడమే కాకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేసినందుకు ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రమోషన్లు పొందిన ఉద్యోగుల అభ్యర్థన మేరకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేక్ కట్ చేసి ఉద్యోగులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించడమే కాకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగులు సానుకూల వాతావరణంలో పనిచేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, వారి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే సహకార శాఖలో వివిధ కేడర్ల ఉద్యోగులకు జారీ చేసిన ప్రమోషన్లలో 100 శాతం పారదర్శకత పాటించామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో సహకార శాఖలో వివిధ కేడర్లలో దాదాపు 350కు పైగా ప్రమోషన్లు కల్పించబడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ప్రమోషన్ ప్రక్రియ అమలు చేయడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతమైందన్నారు. అలాగే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇచ్చిన ఆదేశాలతో ప్రమోషన్లు, పోస్టింగులు అత్యంత పారదర్శకంగా అమలయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు.

## ఎలక్ట్రికల్ చార్జెక్స్ వాహనాలతో కాలుష్యానికి చెక్

### కాకినాడలో నూతనంగా చార్జెస్ మోటార్ సైకిల్ - సేల్స్ యూనిట్ ప్రారంభం



కాకినాడ (సిటిజన్ టైమ్స్)

రాష్ట్రాన్ని కాలుష్యరహిత నగరాలగా తీర్చిదిద్దేందుకు చార్జెక్స్ మోటార్ సైకిల్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని జాషువా గూటం పేర్కొన్నారు. స్థానిక సిద్దార్థ నగర్ ఐఎంఎ హాలు ప్రక్కన చార్జెక్స్ మోటార్ సైకిల్ సేల్స్ యూనిట్ ను శుక్రవారం జాషువా గూటం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి విచ్చేసి చార్జెక్స్ మోటార్ సైకిల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ .స్థానికంగా తిరగడానికి ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో ఉపయోగకరమని, రోజురోజుకు ఇంధన నిలువలు తరిగిపోతున్న తరుణంలో భవిష్యత్‌లో సోలార్, ఎలక్ట్రికల్ వాహనాలే కీలక పాత్ర వహిస్తాయన్నారు.నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఈ షో రూమ్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు ప్రార్థనలతో ఆ షో రూమ్ సభ్యులను ఆశీర్వదించారు. కాకినాడ జిల్లా వాసులకు విద్యుత్ చార్జింగ్ తో నడిచే ఈ చార్జెక్స్ మోటార్ సైకిల్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు.ముఖ్యంగా కాలుష్య రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ఈ మోటార్ సైకిళ్ళు చాలా దోహద పడతాయి అని అన్నారు.అనంతరం రిక్కీ గూటం మాట్లాడుతూ శబ్దకాలుష్యం, వాయు కాలుష్యం లేకుండా నడిచే ఇలాంటి వాహనాలకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం వెళ్లగలిగే అవకాశం ఉందన్నారు. ఈ వాహనాలు 3 గంటల పూర్తి ఛార్జింగ్తో 120 కిలోమీటర్ల దూరం తిరిగొచ్చని ఆయన అన్నారు.అలాగే మధ్య తరగతికి అందుబాటులో ఉంటే విధంగా మూడు సంవత్సరాల వారంటీ తో కేవలం 94,999 రూపాయలకే ఈ మోటార్ సైకిల్ అందుబాటులో ఉందన్నారు.మరిన్ని వివరాలకు 9949692995 నెంబర్ సంప్రదించాలని కోరారు.ఈ ప్రారంభోత్సవంలో జయశంకర్,ప్రసాద్, సుధీర్ ,అహ్మద్, రోటరీ ప్రెసిడెంట్ బుజ్జి, బి విజయ్ కుమార్, సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు నియోజకవర్గంలో మద్యం మాఫియా దందా: అదనపు వసూళ్ల పర్వం!

**రాజోలు సిటిజన్ టైమ్స్ .జిల్లా బ్యూరో ఇన్చార్జి నాగ శ్రీనివాస్ మే 9**

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరకు విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. అదనపు ధరల బాదుడు: ప్రతి మద్యం సీసాపై కనీసం 10 రూపాయల నుండి 30 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. బ్రాండ్ మరియు డిమాండ్‌ను బట్టి ఈ ధరలు మరింత పెరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. నియంత్రణ లేని విక్రయాలు: బెల్ట్ షాపుల నిర్వహణతో పాటు, గ్రామాల్లో అర్థరాత్రి వరకు విచ్చలవిడిగా విక్రయాలు సాగుతున్నట్లు సమాచారం.

**ప్రజల ఆగ్రహం:** అధికారులు తనిఖీలు చేస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం ఈ అక్రమ వసూళ్లు ఆగడం లేదని స్థానికులు వాపోతున్నారు. "నిబంధనలు గాలికి.. వసూళ్లే ధ్యేయం! రాజోలు నియోజకవర్గంలో మద్యం షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎం.ఆర్.పి ధరల కంటే 10 నుంచి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ అక్రమ దందాను అరికట్టాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయ శిలా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు



**ఉప్పలగుప్తం సిటిజన్ టైమ్స్**
**జిల్లా బ్యూరో ఇంచార్జ్ నాగ శ్రీనివాస్ మే 9**

ఉప్పలగుప్తం మండలం ఆకుల బుజ్జి దంపతులు ఆహ్వానం మేరకు కూనవరం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయంలో శిలా ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం జనసేన నాయకులు కల్వకోలు తాతాజీ, చిందాడ గరువు తాజా మాజీ ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు మార్కెట్ డైరెక్టర్ పిల్ల ప్రసాద్ జనసేన సీనియర్ నాయకులు కంకిపాటి చిన్న వీరబాబు నాగిరెడ్డి రాము తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్లే స్కూల్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు




**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 09**

విద్యా రంగంలో చిన్నారులకు నాణ్యమైన పునాది అందించడమే లక్ష్యంగా,అమలాపురం పట్టణం శ్రీరాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అమృత ప్లే స్కూల్" ను అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శనివారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారులకు చిన్నతనం నుండే మంచి వాతావరణంలో విద్యను అందించడం అభినందనీయమని,ఈ స్కూల్ మరెంతో మంది చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వాహకులకు ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, నార్గని శ్రీను పాఠశాల యాజమాన్యం, స్థానిక నాయకులు,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వక్కలంక శ్రీ విజయ కనకదుర్గ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న పి. గన్నవరం ఎమ్మెల్యే



**అంబాజీపేట సిటిజన్ టైమ్స్ మే 9**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం పరిధిలోని వక్కలంక గ్రామం లో శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు.గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## వర్షిని-వర్ధిని లను అభినందించిన టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి

**కొత్తపేట సిటిజన్ టైమ్స్.మే 9**

ఇంటర్ పరీక్షా ఫలితాలలో 1000 కి గాను 988/ 929 మార్కులు సాధించిన వర్షిని వర్ధినిలను డా ॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి అభినందించారు.ఇరువురికి శాలువా కప్పి సత్కరించారు.శనివారం కొత్తపేటలోని గుబ్బల మూర్తి స్వగృహానికి విచ్చేసి వర్షిని, వర్ధిని లను ఉన్నత విద్యను అభ్యసించి మంచి ప్రయోజకులు కాగలరని ఆశీర్వదించారు. విద్య అనేది భవిష్యత్తుకు పునాది లాంటిదని తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తారే తప్ప విద్యార్థులు మంచిగా చదువుకొని వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకోవాలని వర్షిని వర్ధినిలతో గుత్తుల సాయి ముచ్చటించారు. జిల్లా అధ్యక్షులుగా స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా గుత్తుల సాయిని సాదరంగా ఆహ్వానం పలుకుతూ గుబ్బల మూర్తి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ బండారు సత్తిబాబు బొక్క ప్రసాద్ కాంద్రేగుల మహేష్, సుధీర్ తదితరు పాల్గొన్నారు.



# కొబ్బరి ఆధారిత రంగ కార్మికులు “సురక్ష బీమా” పథకాన్ని వినియోగించుకోవాలి

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం సిటిజెన్ టైమ్స్ మే 9**

లికొబ్బరి ఆధారిత పరిశ్రమలు, అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న “సురక్ష బీమా పథకం” ఎంతో ప్రయోజనకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కొబ్బరి చెట్లు ఎక్కే కార్మికులు, కొబ్బరి తోటల్లో పనిచేసే కూలీలు, కొబ్బరి పీచు, టెంకాయ, ఫైబర్ ఆధారిత యూనిట్లలో పనిచేసే వారు ఈ పథకాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాటి, కొబ్బరి చెట్లపైకి ఎక్కే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి సందర్భాల్లో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అసంఘటిత రంగ కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ బీమా పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. 40 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. చేతి వృత్తులు చేసేవారు, చిన్న వ్యాపారులు, నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, కొబ్బరి ఆధారిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. ఈ పథకం కింద ప్రమాద మరణం సంభవించినపుడు రూ.7 లక్షల వరకు బీమా సౌకర్యం అందించబడుతుందని, సహజ మరణం జరిగినా ఆర్థిక సహాయం లభిస్తుందని మంత్రి వివరించారు. నెలకు సుమారు రూ.950 ప్రీమియంగా ఉండగా, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాటా భరిస్తాయని, కార్మికుడు కేవలం 43 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, అర్హత కలిగిన వారు వెంటనే నమోదు చేసుకొని ప్రయోజనాలు పొందాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక కార్మిక శాఖ కార్యాలయాలను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చున్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి రాజోలు ఎమ్మెల్యే దేవర ప్రసాద్





**మలికిపురం.సిటిజన్.టైమ్స్ మే 9**

అమలాపురం పార్లమెంట్ పరిధిలోని మలికిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లు, పి గన్నవరం మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# శ్రీ వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థిని,విద్యార్థులు ఔదార్యం

**గిద్దలూరు సిటిజెన్ టైమ్స్ మే 9**

శ్రీ వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థిని, విద్యార్థులు 83/85/88 బ్యాచ్ ఆధ్వర్యంలో గిద్దలూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు 70 మంది అన్నవితరణ కార్యక్రమము , పేషంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భముగా గిద్దలూరు బాలికల పాఠశాలల్లో చదివిన సి. ఉమాదేవి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600/582 మార్కులు సాధించి మండల సాయి ఫస్ట్ సాధించినందుకు డాక్టర్ కె వి సుధాకర్ చేతుల మీదుగా ఉమాదేవిని సత్కరించారు పూర్వ విద్యార్థి పి ఎల్ ఎమ్ శ్రీనివాస శర్మ 5000 రూపాయలు ఉమాదేవికి బహుకరించారు. కార్యక్రమంలో గిద్దలూరు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు . శ్రీ సాయిబాబా మందిరంలో వినుత విద్యానికేతన్ హై స్కూల్ లో చదువుతున్న కె. శ్రీ వర్ష 597/600 మార్కులతో జిల్లా ఫస్టుగా, స్టేట్ థర్డ్ నిలిచిన శ్రీవర్ష ను కూడా సత్కరించారు ఖాదర్ వలీ, దీన సాహిదు, పిచ్చిరెడ్డి, ప్రసాదు లు ఈకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు హైస్కూలు కరస్పాండెంట్ ఖాజావలి పాల్గొన్నారు .



కాశయ్య, సూర్య సుబ్బరాయుడు ట్రెజరర్, సిరిగిరి వెంకటేశ్వర్లు, టీచర్ ప్రసాదు, సుబ్బయ్య జి. కాశయ్య ఎల్ఐసి ఏజెంట్, ప్రసంగి, రవి, పోలయ్య చెక్క శ్రీనివాసులు, గజ శ్రీనివాసులు పాల్గొన్నారు. గర్భిణీ



స్త్రీలకు అన్నదాన కార్యక్రమము శ్రీనివాస శర్మ ,ఏ విద్యావతి లు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

### హెచ్ఎం షేక్ ఖాదరున్నీసా బేగం



**సి ఎస్ పురం, సిటిజెన్ టైమ్స్ మే 9**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం అన్నారు.మండల కేంద్రంలోని సి ఎస్ పురం పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని గృహాలను శనివారం విద్యార్థుల నమోదు కార్యక్రమం (ఎన్రోల్మెంట్ డ్రైవ్)ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం ఆధ్వర్యంలో సి ఎస్ పురం లో ఇంటింటికి వెళ్లి పలు గృహాలను సందర్శించి పిల్లలు తల్లిదండ్రులను కలుసుకొని పాఠశాల గురించి వివరించి కుటుంబాల్లో ఉన్న చిన్నారుల వివరాలను తెలుసుకుని, వచ్చే విద్యా సంవత్సరానికి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉన్నత లక్ష్యాలను సాధించేలా పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ , మధ్యాహ్న భోజనం పథకం, తల్లికి వందనం పథకం వంటి అనేక సదుపాయాలను అందిస్తుందని పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ షేక్ హుస్సేన్ బీ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి ఆలయంలో ఘనంగా శ్రావణ నక్షత్రం వేడుకలు -స్వామి వారి సన్నిధిలో టిడిపి నాయకులు

**సి ఎస్ పురం, సిటిజెన్ టైమ్స్ మే 9**

మండలంలోని అయ్యలూరివారిపల్లి పంచాయతీ పరిధిలో తిరుమల కొండపై వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథ స్వామి ఆలయంలో శ్రీవారి శ్రావణ నక్షత్రం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమమునకు మండల టిడిపి సీనియర్ నాయకులు తులాబందుల చలమయ్య నాయుడు ఆహ్వానం మేరకు మండల టిడిపి నాయకులు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాములు తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారి సేవకుడు పత్తి రామమూర్తి ఆలయానికి విచ్చేసిన అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం తరపున నాయకులను శేష వస్త్రాలతో సత్కరించి అభినందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ



సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పురాతన దేవాలయం తిరుమలనాథ స్వామి ఆలయానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్నదని ఆలయ అభివృద్ధికి భక్తులు దాతలు ప్రజలందరూ ఆలయ కమిటీ వారికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్వా కొండయ్యకు సిపిఐ నేతల నివాళి



**కందుకూరు, సిటిజెన్ టైమ్స్ మే 9**

సిపిఎం నేత ముప్వ కొండయ్య ఆరోగ్య రీత్యా శుక్రవారం మరణించారు విషయం తెలుసుకున్న సిపిఐ నేతలు బడేవారిపాలెంలోని కొండయ్య స్వగృహం వద్ద ఉన్న ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాయకుడిగా, అనేక ప్రజా పోరాటాల్లో పాలుపంచుకుని, పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆయన తెలిపారు. డాక్టర్ గా ఆనాటి కాలంలోనే పేద ప్రజలకు వైద్యం అందించి సేవలందించిన ఘనత కొండయ్యది అని ఆయన అన్నారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని ప్రజా సమస్యలకు గల మెత్తే గొంతు మూగబోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చేవూరి దుర్గాప్రసాద్, సిపిఐ నాయకులు రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# 50 శాతం రాయితీతో వ్యక్తిగత వ్యవసాయ పరికరములు -ఏఓ... శివగంగ ప్లసాద్

**అర్థవీడు, సిటిజెన్ టైమ్స్ మే 9**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 ఎస్ఎంఏఎం పథకం ద్వారా రైతులకు 50 శాతం రాయితీతో వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లను అందజేస్తుందని ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పథకంలో ఎస్సీ ఎస్టీ మరియు మహిళా రైతులు మరియు చిన్న సన్నకారు రైతులకు 50శాతం రాయితీతో ఇవ్వనుంది. జనరల్ కేటగిరి పెద్ద రైతులకు 40 శాతం రాయితీతో వ్యవసాయ పరికరములు ఇవ్వనుంది. ఈ పథకంలో వ్యవసాయ పరికరములను 9 రకాలుగా విభజించి వాటిలో వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను మరియు రేట్లను పొందుపరచడం జరిగిందన్నారు. ఒక రైతు కుటుంబంలో 50 వేలకు మించకుండా వ్యవసాయ పరికరం లను ఇవ్వనుంది. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా టాక్టర్లు, ట్రాలీలు, రోటవేటర్లు, మినీ ట్రాక్టర్లు, తుమ్మి చెక్కల గురు మల్టీక్రా ప్రెషర్లు, చాప్టర్లు బ్రష్ కట్టర్లు, తైవాన్స్ స్ప్రేయర్లు మొదలగు అన్ని రకాల వ్యవసాయ పరికరాలను ఇస్తున్నామని ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఏమైన రైతులకు సందేహం ఉన్నచో మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి మీయొక్క సందేహాలకు పరిష్కారం తెలుసుకోవాల్సిందిగా కోరారు. వ్యవసాయ పరికరాలను రైతులు పబ్లిక్ వెబ్సైట్ అగ్రికల్చర్ ఫార్మేషన్ యాప్ ద్వారా స్వతహాగా మీసేవ నందు చేసుకోవాలని తెలియజేశారు.

# ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ కిట్ అందజేత





**కందుకూరు, సిటిజెన్ టైమ్స్ మే 9**

పట్టణ పరిధిలో మండుటెండలు సైతం లెక్కచేయకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి వేసవి తాపం నుండి ఉపశమనం అందించే ఆలోచనతో కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, కందుకూరు టౌన్ ఎస్సై పులి శివ నాగరాజు లు చలువ కళ్లద్దాలు, తెలుగు రంగు టోపీ, వాటర్ బాటిల్ లను ట్రాఫిక్ సిబ్బందికి అందించారు.ఈ సందర్భంగా కందుకూరు సిఐ మాట్లాడుతూ ఎండలు బాగా ఎక్కువగా ఉండటం వలన డిహైడ్రేషన్ గురవుతారనీ, వాటర్ బాటిళ్లు,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు క్యారీ చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. కందుకూరు పట్టణ ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు నిమిత్తం కూలింగ్ పరికరాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# పేదింటికి సహాయం





**జరుగుమల్లి, సిటిజెన్ టైమ్స్ మే 9**


మండలంలోని ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన పేరం లక్ష్మమ్మ భర్త అంకయ్య(లేట్)వారి యొక్క ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని కారణం చేత పెచ్చులూడిపోయి అద్వానంగా ఉన్న వారి ఇంటి దుస్థితిని గమనించిన ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉండవల్లి రాములు మూడు ట్రక్కుల ఇసుక,20 సిమెంట్ బస్తాలు 3000 రూపాయలు సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన మన రైతన్న ఫౌండేషన్‌లి తరపున 550 ఇటుకలు 8 సిమెంట్ బస్తాలు సహాయం అందజేశారు. సదరు గృహం ఇప్పుడు పూర్తిగా ప్లాస్టింగ్ చేయబడి, బాత్రూమ్ నిర్మించబడి నూతన గృహాన్ని తలపిస్తున్నదని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంటికి అవసరమైన మెటీరియల్ సప్లై చేసే విషయంలో మన రైతన్న ఫౌండేషన్ సభ్యులు పొన్నగంటి సురేష్, బాశం కోటేశ్వరరావు దగ్గరుండి పనులు చేయించారు.

# స్విమ్ సూట్ లో మిల్కీ బ్యూటీ అందాలు!




స్రవంతి చోకరపు పాస్టెల్ చీరలో గ్రేస్ ప్రసరిస్తుంది

మిల్కీ బ్యూటీగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న తమన్నా ఒకవైపు హీరోయిన్ గా నటిస్తూనే.. మరొకవైపు బ్రాండ్ ఎండార్స్మెంట్ కోసం పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు కొన్ని లగ్జరీ బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ఈమె.. ఇటీవల ఫైన్ జువెలరీ అనే లగ్జరీ బ్రాండ్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. రోజూ వారీ వాడకాల కోసం సింపుల్ డిజైన్స్ తో జ్యూవెలరీని రూపొందిస్తోంది. అద్భుతమైన ఆధునిక శైలిలో సౌకర్యవంతంగా ఉండే స్టైలిష్ ఆభరణాలను రూపొందిస్తూ..14, 18 క్యారెట్స్ విలువైన బంగారంతో డిజైన్ చేసిన ఆభరణాలను తన సంస్థ ద్వారా విక్రయిస్తోంది. రత్నాలు , ఆభరణాలను కూడా ఈ బ్రాండ్ ద్వారా అందిస్తోంది. ఇకపోతే తమన్నా తన లగ్జరీ బ్రాండ్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ ఆభరణాలు సుమారుగా రూ.90 వేల ధరతో ప్రారంభమై రూ.11 లక్షల వరకు విలువైన ఆభరణాలను తన సంస్థ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇకపోతే తన బ్రాండ్ జువెలరీని ఆమె సొంతంగా ప్రమోట్ చేస్తూ ఇంస్టాగ్రామ్ వేదికగా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తున్న విషయం తెలిసిందే.. నిత్యం ఎప్పటికప్పుడు ఫింగర్ రింగ్స్, ఇయర్ రింగ్స్ , బ్యాంగిల్స్ తో పాటు నెక్ చైన్స్ ని ప్రెసెంట్ చేస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంటున్న ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ జువెలరీ ఐటమ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీ షేప్ తో ఉండే ఒక పెండెంట్ ను తమన్నా తాజాగా షేర్ చేసింది. ఇందులో స్విమ్ సూట్ ధరించి తన కొత్త మోడల్ జువెలరీ నెక్ చైన్ ని ఇంట్రడ్యూస్ చేసింది.మొత్తానికైతే మిల్కీ బ్యూటీ తమన్నా ఒక వైపు తన అందాలు ఆరబోస్తూనే మరొకవైపు తన జువెలరీ బ్రాండ్ ను ప్రమోట్ చేస్తూ మరింత ప్రేక్షకాదరణ పొందే ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతూనే ఆమె షేర్ చేసిన జువెలరీ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఒక్క దెబ్బకు రెండు



పిట్టలు అన్నట్టుగా అటు అందాలు ఆరబోస్తూనే ఇటు బ్రాండ్ ప్రమోట్ చేస్తూ మరింత బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మ.తమన్నా విషయానికి వస్తే.. శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమై హ్యాపీడేస్ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. తన అందం , నటనతో ఎన్టీఆర్, చిరంజీవి, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల సరసన నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక స్పెషల్ సాంగ్ లలో కూడా నర్తిస్తూ.. ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. ఇప్పటికీ అదే స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకుంటూ దూసుకుపోతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలను లైన్లో పెట్టిన ఈమె ఆ చిత్రాలతో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటుంది.



సాక్షి మాలిక్: రైజింగ్ స్టార్ బ్యాలెన్సింగ్ గ్లామర్ మరియు గ్రిట్

# గంటకు 154 కి.మీ వేగం... ఐపీఎల్‌ను షేక్ చేస్తున్న యువ పేసర్ ఇతడే!

**ఐపీఎల్ 2026లో సంచలనంగా మారిన గుజరాత్ పేసర్ అశోక్ శర్మ**

**గంటకు 150 కి.మీ పైగా వేగంతో నిలకడగా బౌలింగ్**

**రాజస్థాన్‌పై 154.2 కి.మీ వేగంతో ఈ సీజన్‌లో ఫాస్టెస్ట్ బాల్ నమోదు**

**బ్రెట్ లీ, డేల్ స్టెయిన్‌ల నుంచి స్ఫూర్తి పొందినట్లు వెల్లడి**

**కోచ్ ఆశిష్ నెహ్రా మార్గదర్శకత్వంలో రాటుదేలుతున్న యువ బౌలర్**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ మరో భారత యువ పేస్ బౌలర్‌ను వెలుగులోకి తెచ్చింది. గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న 23 ఏళ్ల అశోక్ శర్మ, తన అసాధారణ వేగంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. నిలకడగా గంటకు 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు సంధిస్తూ, ఈ టోర్నమెంట్‌లో సరికొత్త సంచలనంగా మారాడు. అతని బౌలింగ్‌లో కేవలం వేగమే కాదు, ప్రత్యర్థి బ్యాటర్లను భయపెట్టే నిర్భయమైన తత్వం కూడా కనిపిస్తోంది.

ఇటీవల రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అశోక్ శర్మ తన సత్తా ఏంటో పూర్తిస్థాయిలో చూపించాడు. ఆ జట్టు బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు సంధించిన ఓ బంతి ఏకంగా 154.2 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఇది ఈ ఐపీఎల్ సీజన్‌లో నమోదైన అత్యంత వేగవంతమైన బంతి మాత్రమే కాదు, ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన బంతుల్లో ఒకటిగా నిలిచింది. ఈ ప్రదర్శనతో అతను ఒక్కసారిగా వార్తల్లో నిలిచాడు.

**చిన్ననాటి కల నిజమైంది**

చిన్నప్పుడు ఆస్ట్రేలియా దిగ్గజం బ్రెట్ లీ, దక్షిణాఫ్రికా స్టార్ డేల్ స్టెయిన్‌ల బౌలింగ్‌ను చూసి తాను కూడా వారిలాగే 150 కి.మీ. వేగంతో బంతులు వేయాలని కలలు కన్నట్లు అశోక్ శర్మ తెలిపాడు. "ఒక ఫాస్ట్ బౌలర్ కెరీర్‌లో 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం చాలా పెద్ద విషయం. ఆ మార్క్‌ను అందుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇప్పుడు ఆ అనుభూతిని నేను పొందుతున్నాను. నా చిన్ననాటి కల నెరవేరింది. అయితే, నా వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టును గెలిపించడమే ప్రస్తుతం నా ముందున్న లక్ష్యం" అని అశోక్ వివరించాడు.

**నెహ్రా మార్గదర్శకత్వం**

తన ప్రదర్శన వెనుక గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పాత్ర ఎంతో ఉందని అశోక్ శర్మ కృతజ్ఞతగా చెప్పాడు. నెహ్రా మార్గదర్శకత్వంలో తన బౌలింగ్‌లో క్రమశిక్షణ, మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకునే నైపుణ్యం మెరుగుపడిందని తెలిపాడు. "ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ముందుగా టెస్ట్ మ్యాచ్ లెంగ్త్‌పై పట్టు సాధించాలని, ఆ లెంగ్త్‌లో ఆరు బంతుల్నీ ఒకేచోట వేసే నియంత్రణ వచ్చాకే యార్కర్లు, స్లోవర్ బంతుల వంటి ఇతర అస్త్రాలను ప్రాక్టీస్ చేయాలని నెహ్రా చెప్పిన సూచన నాకెంతో ఉపయోగపడింది" అని అశోక్ వెల్లడించాడు.

**కఠినమైన ప్రయాణం... దక్కిన గుర్తింపు**

రాజస్థాన్‌కు చెందిన అశోక్ శర్మను ఐపీఎల్ 2026 వేలంలో గుజరాత్ టైటాన్స్ రూ. 90 లక్షలకు కొనుగోలు చేసింది. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లలో సభ్యుడిగా ఉన్నప్పటికీ, ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. అయితే, పట్టువదలకుండా దేశవాళీ క్రికెట్‌లో రాణించి, 2025-26 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 22 వికెట్లతో సత్తా చాటాడు. ఈ ప్రదర్శనే అతనికి ఐపీఎల్‌లో అసలైన అవకాశం కల్పించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడి 6 వికెట్లు పడగొట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్‌పై 32 పరుగులకు 2 వికెట్లు తీయడం అతని అత్యుత్తమ ప్రదర్శన. అపారమైన వేగం, సరైన మార్గదర్శకత్వం తోడవడంతో అశోక్ శర్మ భారత క్రికెట్ భవిష్యత్ ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు.

# ప్లే ఆఫ్ క్లాష్.. గెలిచేదెవరు..?

## పింక్ ప్రామిస్ మ్యాచ్‌లో రాజస్థాన్ కొట్టే సిక్సులెన్ని..?








ఐపీఎల్ 2026 లో భాగంగా మే 09 (శనివారం) రాజస్థాన్ వర్సెస్ గుజరాత్ మ్యాచ్ రసవత్తరంగా ఉండనుంది. వరుసగామూడు గెలుపులతో కాన్ఫిడెన్స్ తో దండయాత్రకు బయల్దేరింది గుజరాత్ టీమ్. అదే క్రమంలో గత ఓటములనుంచి కోలుకుని.. టాప్ 4 స్థానాన్ని పదిలం చేసుకునేందుకు సిద్ధమైంది గుజరాత్. దీంతో రెండు టీమ్స్ మధ్య వార్ గట్టిగానే నడిచేలా ఉంది. మరో విషయం ఏంటంటే.. రాజస్థాన్ రాయల్స్ కు ఇది పింక్ ప్రామిస్ మ్యాచ్. అంటే పూర్తి పింక్ కలర్ జెర్సీలతో సందడి చేయనున్నారు. ఈ థీమ్ ఉద్దేశం ఏంటంటే.. ఎన్ని సిక్సులు కొడితే అన్ని.. ఆరు రెట్లు ఇండ్లకు సోలార్ లైటింగ్ సదుపాయం కల్పించడం. అంటే ఒక్క సిక్సుకు ఆరు ఇండ్లకు సోలార్ పవర్ సౌకర్యం కల్పించనున్నారు. దీంతో రాత్రికి కొట్టే సిక్సులపై కౌంటింగ్ మామూలుగా ఉండదు.పింక్ ప్రామిస్ మ్యాచ్ ఇది మూడో ఏడు. 2026లో 260 ఇళ్లు సోలార్ తో వెలిగాయి. 2025లో సాంబార్ ప్రాంతంలోని 520 ఇండ్లకు సౌర విద్యుత్ వెలుగులు అందించారు. ఈ ఏడు అంతకు మించిన సిక్సులు పడతాయని ఊహిస్తున్నారు ఫ్యాన్స్.రాజస్థాన్ లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ ను దెబ్బకొట్టి తమ టాప్-ఫోర్ స్థానాన్ని కాపాడుకోవాలని రాజస్థాన్ రాయల్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ 52వ మ్యాచ్‌కు ఇరు జట్లు 12 పాయింట్లతో సమంగా ఉన్నాయి. దీంతో ప్లేఆఫ్ అర్హత కోసం ఈ పోరు రసవత్తరంగా ఉండనుంది. రాజస్థాన్ ఇటీవల ఢిల్లీ చేతిలో ఓటమి చవిచూడగా, గుజరాత్.. వరుసగా మూడు మ్యాచ్‌ల విజయ పరంపరతో జైపూర్‌కు వస్తోంది. లాస్ట్ మ్యాచ్‌లో 90 రన్స్ తో వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ రియాన్ పరాగ్ ఫామ్ లోకి రావటం ఆర్ఆర్ కు కలిసొచ్చే అంశం. జాసన్ హోల్డర్ నేతృత్వంలోని గుజరాత్ బౌలింగ్ .. మహమ్మద్ సిరాజ్ స్పీడ్ ముందు పరాగ్ నాయకత్వానికి గట్టి పరీక్ష ఎదురుకానుంది. పవర్‌ప్లే ఓవర్లలో వేగంగా పరుగులు పిండుకోవడానికి రాయల్స్ తమ యువ ఓపెనింగ్ జోడి యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీలపై ఎక్కువగా ఆధారపడనుంది.

# ఏఎఫ్‌సీ అండర్--17 విమెన్స్ ఆసియా కప్.. చరిత్ర సృష్టించిన ఇండియా ఫుట్ బాల్ జటు



సుజౌ (చైనా): ఏఎఫ్‌సీ అండర్--17 విమెన్స్ ఆసియా కప్‌లో ఇండియా ఫుట్‌బాల్ జట్టు చరిత్ర సృష్టించింది. గ్రూప్--బిలో భాగంగా శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఇండియా 4--0తో లెబనాన్‌పై గెలిచింది. ఫలితంగా గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. గ్రూప్--సిలో ఫిలిప్పీన్స్, చైనీస్‌తైపీ మధ్య జరిగిన మ్యాచ్ ఫలితం ఇండియాకు అనుకూలంగా రావడంతో నాకౌట్ బెర్త్ ఖాయమైంది. ఈ మ్యాచ్‌లో ఫిలిప్పీన్స్, చైనీస్‌తైపీలో ఏదో ఓ జట్టు ముందుకెళ్లాలంటే కనీసం 12 గోల్స్ చేయాల్సి ఉంది. కానీ రెండు జట్లూ టార్గెట్‌ను చేరుకోలేకపోయాయి.2005 తర్వాత ఈ టోర్నీలో ఇండియాకు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఇక లెబనాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా తరఫున ప్రీతిక బర్మన్ (7, 85వ ని), అల్వా దేవి సెంజమ్ (36వ ని), జోయా (72వ ని) గోల్స్ చేశారు. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఇండియన్ స్ట్రయికర్లు లెబనాన్‌కు పుంజుకునే అవకాశం ఇవ్వలేదు. ఏడో నిమిషంలోనే ప్రీతిక కొట్టిన లెఫ్ట్ ఫుట్ కిక్ గోల్‌తో ఇండియా ఆధిక్యంలోకి వచ్చేసింది. తొలి హాఫ్‌లో 2--0 లీడ్‌లో నిలిచిన ఇండియా రెండో అర్ధభాగంలో మరో రెండు గోల్స్ చేసింది. ఈ టోర్నీలో ఇండియా సెమీస్‌కు చేరుకుంటుంటే 2026 ఫిఫా అండర్--17 వరల్డ్ కప్‌కు డైరెక్ట్‌గా అర్హత సాధిస్తుంది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776